www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 10 ఏప్రిల్ 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

# రాజంపేటలో..
# వైసిపికి బీటలు

**'మేడా'తో మిథున్‌రెడ్డి, ఆకేపాటి చర్చలు**

**ఎన్నికల ప్రచారానికి రావాలని మంతనాలు**

**సున్నితంగా తిరస్కరించిన మేడా?**

**త్వరలో మరికొందరు**

**ప్రజాశక్తి - కడప ప్రతినిధి**

రాజంపేటలో వైసిపి బీటలు బారింది. రెండేళ్ల కిందటి నుంచి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి అనుచరుల, ఎమ్మెల్యే మేడా అనుచరుల మధ్య కోల్డ్‌వార్ నడుస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికలు తరుముకుని రావడం, రాజంపేట టికెట్‌ను మేడాకు నిరాకరించడంతో అసమ్మతి పతాక స్థాయికి చేరుకుంది. ఆకేపాటికి టికెట్‌ను ఖరారు చేయడంతో ఎమ్మెల్యే అనుచరుల్లో అసహనం నివురుగప్పిన నిప్పులా మారింది. నియోజకవర్గవ్యాప్తంగా బూత్ కమిటీలు మొదలుకుని ఇతర నియామకాల్లో ఎమ్మెల్యే అనుచరుల పాత్రను పరిమితం చేయడంతో వ్యవహారం చెడినట్లు తెలుస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో రెండ్రోజుల కిందట మేడా, అనుచరులు సమావేశమై టిడిపిలో చేరిపోవాలని నిర్ణయించినట్లు సమాచారం. సోమవారం రాత్రి రాజంపేట, సుండుపల్లి, ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలకు చెందిన సుమారు 500 మంది ఎమ్మెల్యే మేడా అనుచరులు మూకుమ్మడిగా ప్రతిపక్ష టిడిపిలో చేరిపోయారు. రంజాన్ పండుగ అనంతరం రాజంపేట, నందలూరు, వీరబల్లి మండలాలకు చెందిన మరి కొందరు టిడిపిలో చేరే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం తెలుస్తోంది. రాజంపేట వైసిపి ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, 2లో

'రఘురాముడు'

## రాజకీయాలకు పనికిరాడు

**పుట్టా సుధాకర్‌యాదవ్‌కే నా మద్దతు**

**'వివేకం' సినిమా చూశాకే ఎంపీకి ఓటెయ్యండి**

**మాజీ మంత్రి డి.ఎల్.రవీంద్రారెడ్డి**

**ప్రజాశక్తి - ఖాజీపేట**

ప్రస్తుత మైదుకూరు ఎమ్మెల్యే రఘురాముడు (ఎస్.రఘు రామిరెడ్డి) రాజకీయాలకు పనికి రాడని, ఆయన ఒక పెద్ద అవినీతి పరుడని మాజీ మంత్రి డి.ఎల్. రవీం ద్రారెడ్డి విమర్శించారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో మైదుకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్‌కు తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సుధాకర్‌యాదవ్ అహంభావాన్ని వీడి కుల, మతాలకు అతీతంగా పనిచేస్తే నియోజకర్గం ప్రజలకు శాశ్వతంగా ఎమ్మెల్యేగా గెలిపిస్తారని చెప్పారు. ఆయన ఎలాంటి అవినీతికి పాల్ప డకుండా తన సొంత వ్యాపారాలు చేసుకుంటూ సేవ చేసేందుకు రాజకీయం సాగిస్తు న్నారన్నారు. వివేకా కుమార్తె సునీత తనను కళిశారని, ఎంపీ అవినాష్ గురించి విషయం ప్రస్తావనకు తీసుక రాగా 'వివేకం' సినిమా చూసి ప్రజలు ఓట్లు వేస్తారని చెప్పడం జరిగిం దన్నారు. తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకిని కాదని, పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన ర్హులకు టికెట్లు కేటాయించడం, టికెట్లు అమ్ముకోవడం వంటి అంశాలు కాకుండా సూపర్ సిక్స్ పథకాలు అమలు చెయ లేదని పేర్కొన్నారు. గతం లో రుణమాఫీ కూడా చేయలేదన్న అపవాలుదున్నాయని వాపో యారు. చంద్రబాబు ఎంతో మేధావి అని బిజెపి, జనసేనతో పొత్తు ఎందుకు పెట్టుకున్నారనో తెలియదని తెలిపారు. పొత్తు వల్ల మైనారిటీ ఓట్లు నష్టం చేకూరుస్తాయన్నారు. జనసేన వల్ల కూడా పెద్దగా ప్రయోజనం లేదు పేర్కొన్నారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా పుట్టా సుధాకర్ యాదవ్‌కే మద్దతన్నారు. పుట్టా సుధాకర్ యాదవ్ ఉరూరు తిరిగి ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరిస్తే ప్రజలు ఎప్పుడు ఆదరి స్తారని, డైరీని పాటించాలని సూచించారు. ఆయా పార్టీలలో లకలుకలు ఉన్నా, రాష్ట్రంలో కూటమి యే అధికారంలోకి వస్తుందని జోష్యం చెప్పారు. తాను క్రియాశీలకంగా రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలిగానని, గ్రామాలకు వెళ్లి ప్రచారం చేయడం సాధ్యం కాదని చెప్పారు.

# దాహం.. దాహం

◆ బిందె నీటి కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిందే

◆ మైదుకూరులో 3 రోజులకోసారి సరఫరా ◆ అల్లాడుతున్న మున్సిపాల్టీ ప్రజలు

తాగునీటి సమస్య మైదుకూరు మున్సిపాల్టీలో తీవ్రతరమైంది. భూగర్భజలం పాతాళానికి పాతుకు పోతోంది. పైకసలే రానంటూ మొండికేస్తోంది. నీళ్లు లేక ప్రజల గొంతెండుతోంది. వీధి కుళాయిలో నీళ్లు రావడం లేదు. రెండు, మూడు రోజులకు వచ్చే నీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. ట్యాంకర్ నీళ్లు చాలక పోవడంతో చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న పంట పొలాల వైపు పరుగులు తీస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల ముందు చూపు లేకపోవడం వల్లే తాగునీటి ఎద్దడి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు.

6లో

ట్యాంకర్ వద్ద నీటి కోసం వేచి ఉన్న మహిళలు

## బీబీ నాంచారమ్మను దర్శించుకున్న ముస్లిములు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

తిరుమల తొలిగడప దేవుని కడప శ్రీ లక్ష్మీవెంకటేశ్వస్వామి ఆలయం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ప్రతీ ఏడాది ఉగాది పండుగరోజు 2లో...

వరి పైరుకు ట్యాంకర్‌తో నీళ్లు పట్టిస్తున్న రైతు

8లో

## అడుగంటిన బోర్లు.. ఎండుతున్న పంటలు

# అర్చకులకు పురస్కారాలు హర్షణీయం

**- జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్**
**- జిల్లాలో ఆరుగురు అర్చకులకు ఉగాది పురస్కారాలు ప్రదానం**

అర్చకులను సన్మానిస్తున్న జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్

**ప్రజాశక్తి-కడప అర్బన్**

దేవాదాయ శాఖలో అర్చక సిబ్బందికి తెలుగు సంప్రదాయం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారాలను ప్రదానం చేయడం సంతోషించదగ్గ విషయమని జాయింట్ కలెక్టర్ జి. గణేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని జెసి ఛాంబర్‌లో శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా దేవాదాయ శాఖ పరిధిలో సేవలందిస్తున్న ఆరుగురు అర్చకులకు ఉగాది పురస్కార ప్రదానం, సంభావన బహుకరించి వారిని సత్కరించారు. పురస్కారాలను జిల్లాకు చెందిన ఎస్. సాయిప్రసాద్ శర్మ (శ్రీ నీలకంటేశ్వరస్వామి దేవస్థానం, వేంపల్లి), విజయ్ కుమార్ భట్టర్ (శ్రీ బాలాజీ దేవస్థానం, గడ్డిబజార్, కడప), ఎం. సుబ్రమణ్యం శర్మ (శ్రీ సోమేశ్వర స్వామి దేశవస్థానం, దేవుని కడప), వీణా మనోజ్ కుమార్ (శ్రీ కోదండరామస్వామి దేవస్థానం, ఒంటిమిట్ట), పవన్ కుమార్ (శ్రీ కోదండరామస్వామి దేవస్థానం, ఒంటిమిట్ట), వరప్రసాద్ శర్మ (శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, కొండాపురం)కు అందజేశారు. ఒక్కొక్కరికి రూ.10,116/- ల సంభావన, శాలువా, దోవతి, కండువా, పండ్లు, ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ లోకం సుభిక్షంగా ఉండాలని, సమాజం సుఖ శాంతులతో వర్ధిల్లాలని రోజూ దైవ సేవలో నిమగ్నమయ్యే ఆలయ అర్చకులు, వేదపండితులకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కల్పిస్తున్న ఈ గౌరవ పురస్కారం అభినందనీయం అన్నారు. తమకు ఆర్థిక సాయం, గౌరవ పురస్కారాన్ని అందిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తమ సేవలను గుర్తించిన కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జెసి గణేష్ కుమార్‌కు అర్చకులు, వేదపండితులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు కలెక్టరేట్ సిబ్బంది అందరికీ ఉగాది పచ్చడి, ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఏవో విజయ్ కుమార్, జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శంకర్ బాలాజీ, దేవాదాయ శాఖ ఇఒలు రమణారెడ్డి, శ్రీధర్, ఎ. శ్రీధర్ పాల్గొన్నారు.

# శిల్పారామంలో కేలండర్లు ఆవిష్కరణ

కేలండర్లు ఆవిష్కరిస్తున్న శిల్పారామం అధికారులు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ఉగాది పండుగను పురస్క రించుకుని శిల్పా రామంలో మంగళవారం శిల్పారామం కేలండర్స్‌ను ఆవిష్క రించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీధర్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సిబ్బంది కేలం డర్స్‌ను విడుదల చేశారు. పంచాంగకర్త నాగా ంజనేయశర్మ శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగం వినిపించారు. వర్షిణి డ్యాన్స్ అకాడమి వారు జానపద, సినీ గీతాలకు, శాస్త్రీయ నృత్యాలు చేసి ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమంలో శిల్పారామం ఎఒ పి.శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే జనసేన లక్ష్యం

మాట్లాడుతున్న నల్లంశెట్టి నాగార్జున

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

ప్రజా సంక్షేమం, శ్రేయస్సు లక్ష్యంగా పెట్టుకొని జనసేన పని చేస్తు ందని జమ్మల మడుగు జనసేన కో-ఆర్డినేటర్ నల్లం శెట్టి నాగార్జున అన్నారు. మంగ ళవారం మండ లంలోని ఎస్. ఉప్పలపాడు గ్రామం లో జమ్మల మడుగు ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినా రాయణరెడ్డి కుమారుడు జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ చదిపిరాళ్ల సుధీర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సరంలో మంచి జరగాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో ఆది నారాయణ రెడ్డి గెలవడం చాలా ముఖ్య మన్నారు. కార్యక్రమంలో కడప జిల్లా ప్రొగ్రాం కమిటీ మెంబర్ పవన్‌కుమార్, ఆది అనుచరులు పాల్గొన్నారు.

బిషప్ ప్రకాష్‌ను సన్మానిస్తున్న బాలదాసు

## బిషప్‌ను సత్కరించిన బాలదాసు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ఖమ్మం జిల్లాలోని కరుణగిరి పుణ్యక్షేత్రం రోమన్ కాథలిక్ చర్చి ఖతొలిక మేత్రాసన బిషప్‌గా బాధ్యతలు చేపట్టిన సగిలి ప్రకాష్‌ను టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు సత్కరించారు. మంగళవారం సగిలి ప్రకాష్ బిషప్‌గా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ చర్చిల బిషప్‌లు, వందలాదిమంది ఫాదర్లు, మతకన్యలు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## రాజంపేటలో వైసిపికి...

**(మొదటిపేజీ తరువాయి)** ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి దిద్దుబాటు చర్యలకు దిగింది. ఎమ్మెల్యే మేడాను కలిసి సంప్రదింపులు చేసింది. ఎన్నికల ప్రచారానికి రావాలని మంతనాలు సాగించినట్లు తెలుస్తోంది. దీనికి ఆయన సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. రాజంపేటలో టిడిపి గెలిచే అవకాశాలు ఉన్నాయనే అంచనాల నేపథ్యంలో వైసిపి నుంచి ప్రతిపక్ష టిడిపిలోకి భారీగా చేరికలు కొనసాగుతుండడంతో వైసిపి ఆత్మరక్షణలో పడిపోయింది. రాజంపేట నియోజకవర్గంలోని ఒంటిమిట్ట, వీరబల్లి మండలాలు వైసిపికి పెట్టనికోటలు. ఇక్కడి నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో రెండు వేల నుంచి నాలుగు వేలకుపైగా వైసిపి మెజార్టీ లభిస్తోంది. ఇటువంటి మండలాలకు చెందిన కేడర్ టిడిపిలోకి భారీగా వలస వెళ్తుండడం చర్చ నీయాంశంగా మారింది. ప్రతిపక్ష టిడిపికి పట్టు కలిగిన రాజంపేట, సుండుపల్లి, నందలూరు, సిద్ధవటం మండలాల నుంచి సైతం వలసలు వెళ్తుతున్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయుడు ఎదురు తిరిగినప్పటికీ ఇంతటి స్థాయిలో ప్రభావం కనిపించలేదు. ఎమ్మెల్యే అనుచరులు పోలింగ్‌కు ముంగిట ఇంతటిస్థాయిలో ఎదురు తిరగడంతో వైసిపి ఆత్మరక్షణలో పడిపోయిందని చెప్పవచ్చు.

కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయజ్యోతి

## టిడిపి నుంచి కాంగ్రెస్‌లోకి 50 కుటుంబాలు చేరిక

**ప్రజాశక్తి-కలసపాడు**

మండలంలోని రామాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నుంచి 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాయి. మంగళవారం ఎనుముల వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపిటిసి షేక్ బడె రసూల్, చిన్న వీరారెడ్డి, ఓబులేసు, వెంకటేశ్వర రెడ్డి, నడిపి అంకిరెడ్డి, నాగయ్య సమక్షంలో దాదాపు 50 కుటుంబాలను విజయ జ్యోతి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారు ఏనాడు ఎప్పుడు ఎక్కడ చెడిపోలేదని, ప్రస్తుతం రాష్ట్రంలో షర్మిల కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధైర్యం వచ్చింది అన్నారు. మీరందరూ హస్తం గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా షర్మిలకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాశక్తి- కడప సిటీ**

మంగళవారం క్రోధీ నామ సంవత్సర ఉగాది సందర్భయిగా హాండ్స్4 యు సంస్థ వ్యవస్థాపకులు పట్టుపోగుల సుబ్బారావు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎండాకాలంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా సర్కిల్‌లో చలివేంద్రం ఉగాది రోజు ఏర్పాటు చేయడం, మంచి పరిణామం అన్నారు. పట్టు పోగుల సుబ్బారావు అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంటారని తెలిపారు. ఇంకా అనేకమంది సేవా కార్యక్రమాలు చేసేవారు ముందుకు రావాలని తెలిపారు. పట్టు పోగుల సుబ్బారావును బిసి సంఘం నాయకులు అభినందించారు. కార్యక్రమంలో కొండయ్య, త్రివిక్రమ్, ఓబుల్ రెడ్డి, గాలి రవి, గంగయ్య, అశోక్, రాజ, ఈశ్వరయ్య, జయచంద్ర,.రవి, పట్టుపోగుల సుబ్బారావు అభిమానులు, సభ్యులు, పాల్గొన్నారు

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బిసి సంఘం నాయకులు

## బీబీ నాంచారమ్మను..

**(మొదటిపేజీ తరువాయి)** ముస్లిములు బీబీ నాంచారిని, వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనవాయతీగా వస్తుంది. మంగళవారం ఉగాది పండుగ సందర్భంగా ముస్లిములు ఆడపడుచు బీబీ నాంచారిని దర్శించుకోవడానికి ఆలయానికి వచ్చారు. కులమతాలకు ఆతీతంగా ఇక్కడ స్వామి, బీబీ నాంచారి దర్శనానికి భక్తులు వస్తుంటారు. బియ్యం, బేడలు, బత్యం చెల్లిస్తారు. హిందువులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

కడప నగరంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్రబలగాలు, పోలీసులు

## కేంద్ర బలగాల కవాతు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ఎస్పి సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేంద్ర సాయిధ బలగాలతో పోలీసుల కవాతు నిర్వహించారు. మంగళవారం టూటౌన్ ఎస్ఐ సంజీవ రాయుడు ఆధ్వర్యంలో నకాష్, గౌస్ నగర్, మాసాపేట, మోచంపేట, బిస్మిల్లా నగర్ లో కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజలలో భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజలలో భరోసా కల్పించారు.

## జనసేన నగర కమిటీ నియామకం

**ప్రజాశక్తి - కడప అర్బన్**

జనసేన నగర కమిటీని జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ నియమించారు. మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. నగర అధ్యక్షులుగా బోరెడ్డి నాగేంద్ర, ప్రధాన కార్యదర్శిగా బసెట్టి సాయిస్వరూప్, ఉపాధ్యక్షులుగా భరత్‌కుమార్, శేషు, కార్యదర్శులుగా నాగరాజు, విజయ్‌కుమార్, తరుణ్‌కుమార్, సిద్దార్థ్, అజయ్ వర్మ నియమించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్‌డిఎ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కమిటీ సభ్యులు కృషి చేశాయని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ పత్తి విశ్వనాద్, వ్యక్తిగత కార్యదర్శి ఫ్రాన్సిస్, విజయ్, వినయ్ కుమార్, డివిజన్ నాయకులు మహేష్ సన్నీ, తరుణ్, ఉపేంద్ర, భార్గవ్, అలీ, హరి, షణ్ముఖ ప్రణయ్, తేజ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న శ్రీనివాస్

## ఏడాది పూర్తవుతున్నా ట్యూటర్లకు అందని వేతనాలు

**ప్రజాశక్తి-గాలివీడు**

ఈ ఏడాది విద్యా సంవత్సరం 2023-24 పూర్తవుతున్నా బిసి వసతి గృహాల్లో పనిచేస్తున్న ట్యూటర్లకు వేతనాలు అంద లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక సబ్జెక్ట్ టీచర్‌కు నెలకు రూ.1500లు ఇచ్చే వేతనం కూడా రాకుండా వెనక్కి పోతుందని అంటు న్నారు. మండల బిసి ట్యూటర్స్ యూనియన్ అధ్యక్షులు కుందా లక్ష్మీప్రసన్న మాట్లా డుతూ టూటర్లకు ఇచ్చే రూ.1500లను కూడా ప్రభుత్వం మంజూరు చేయకపోవడం దారుణ మని అన్నారు. గౌరవ వేతనాన్ని నెల నెలా ఇస్తే ఎంతో ప్రోత్సాహంగా ఉంటుందని పేర్కొ న్నారు. ప్రభుత్వం స్పందించి సకాలంలో ఏడా ది వేతనాలను ట్రెజరీలో బిల్లు పాస్ చేయించి మంజూరయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కడప జిల్లాలో అన్ని మండల కేంద్రా ల్లో బిసి వసతి గృహాలు ఉన్నాయని, అందులో పనిచేసే టూటర్లకు వేతనాలు అందక ఇబ్బం దులు పడుతున్నారని వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం స్పందించి వెంట నే వేతనాలు చెల్లించాలని కోరారు.

## సిఎం జగన్‌ను కలిసిన వైసిపి కార్యకర్త

**ప్రజాశక్తి-చాపాడు**

మైదుకూరు నియోజకవర్గం తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త మహానంది గారి వినోద్ కుమార్‌రెడ్డి సోమవారం దర్శిలో జరిగిన సిద్ధం మహా సభలో సిఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ గత కొద్ది నెలల క్రితం తనకి జరిగిన సంఘటనకి తోడుగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి , వైసిపి నిలిచిందన్నారు.పార్టీ ఆర్థికంగా, మానసికంగా సహకరించిందన్నారు. తోడుగా నిలిచిన కడప కృతజ్ఞత భావంతో తనకు పార్టీ చేసిన మేలుని, ఇచ్చిన భరోసాకి సంగిభావంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ని మేమంతా సిద్ధం బస్సు యాత్రలో కలవడం జరిగింద న్నారు.సిఎం కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి విజ యానికి తామంతా కలిసి కృషి చేస్తా మన్నారు.

సిఎం జగన్‌తో మాట్లాడుతున్న వినోద్

# టిడిపి నాయకులకు నోటీసులు

**ప్రజాశక్తి-నిమ్మనపల్లి**

ఎన్నికల నియమావళిపై స్థానిక పోలీసులు రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్‌కు 41ఎ నోటీసులు జారీ చేశారు. ఇటీవల రాచవేటివారిపల్లి పంచాయతీలోని ఎగువమాచిరెడ్డిగారి పల్లిలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఎన్నికల ప్రచారం నిర్వహించారని టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా, రాజంపేట ఆర్‌జె.వెంకటేష్ మీద నిమ్మనపల్లి పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. సోమవారం రాత్రి ముష్టూరు పంచాయతీ దిగువ పల్లిలో ఎన్నికల ప్రచారంలో ఉండగా 41ఎ నోటీసును అందించారని తెలిపారు. టిడిపి నాయకులు ఎక్కడ కూడా కరపత్రాలు వాడలేదని, లౌడ్ స్పీకర్లు పెట్టలేదని, కనీసం బ్యానర్లు కూడా కట్టలేదని, అయినా టిడిపి నాయకులపై కేసు పెట్టడం విచార కరమని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎప్పుడు చట్టాన్ని గౌరవిస్తారని, ఈ సారి ఎన్నికల్లో గెలిచేది కూటమి ప్రభుత్వమేనని ధీమావ్యక్తం చేశారు.

పోలీసుల నుంచి నోటీసు తీసుకుంటున్న ఆర్‌జె.వెంకటేష్

# ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ప్రధాన రహదారిపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

**ప్రజాశక్తి-గాలివీడు**

పట్టణంలో నాలుగు రోడ్ల ఏర్పాటు చేసే సమయంలో బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ మార్చకపోవడంతో విద్యార్థులు, స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చేతికి అందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో మోనని ఆందోళన చెందుతున్నారు. ఇదే రహదారిపై ఆర్‌టిసి బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ప్రయాణిస్తుంటాయని, అదుపు తప్పి కిందపడితే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాద ముందని వాహన దారులు పేర్కొంటున్నారు. ట్రాన్స్‌కో అధికా రులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తులో అమర్చడం గానీ లేదా మరొక ప్రాంతంలో అమర్చడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన రహదారిలోనే ఇటు వంటి పరిస్థితి ఉంటే మారుమూల గ్రామాల్లో పరిస్థితి ఏవిధంగా ఉంటుందో ఊహించుకోవచ్చునని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్ ను ఎత్తు పెంచి చుట్టూ కంచె వేసి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

**ప్రజాశక్తి-నందలూరు**

అర్హులైన ప్రతి పేదవానికి పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాజంపేట అసెంబ్లీ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి తనయుడు ఆకేపాటి సాయి భరత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం టంగుటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గట్టు మీదపల్లి గ్రామంలో సీనియర్ నాయకులు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకి వెళ్లి వైసిపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు.నవరత్నాల పథకాలతో పేద,మధ్య తరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందించారని అన్నారు. అమ్మఒడి పథకంతో ప్రతి పేదవారు తమ పిల్లలను చక్కగా చదివించుకోగలుగు తున్నారని అన్నారు. పెట్టుబడి సాయం కింద రైతులకు ఏటా రూ.13,500 అందించి అండగా నిలిచారని అన్నారు. వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూతతో మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందించారని అన్నారు. ఎటువంటి లంచాలు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. వాలంటీర్ వ్యవస్థతో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు ప్రతి భావంతులకు ఇంటి వద్దకే పింఛన్ అందించారని అన్నారు. సంక్షేమ పాలన ఇలాగే కొనసాగాలంటే మరోమారు వైసిపిని గెలిపించాలని కోరారు. సిఎం జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బయన బోయిన భాస్కర్ యాదవ్, హరినాథ్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, శ్రీను, నాగరాజు, కొండయ్య, బాల నరసింహులు, మల్లికార్జున, శ్రీనాథ్, చిన్నయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో సాయిభరత్‌రెడ్డి

గాలివీడు: ప్రజల దాహార్తికోసం ఏర్పాటు చేసిన చలివేంద్రం

## చలివేంద్రాలు ఏర్పాటు

### - కమిషనర్ పి.ఆర్.మనోహర్ వెల్లడి

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు బి.కొత్తకోట నగరపంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజల ఆరోగ్య రీత్యా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో మూడు చదివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలోని జ్యోతి చౌక్,దిగువ బస్టాండ్,నగర పంచాయతీ కార్యాలయాలలో చదివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు తమ అవసరాల నిమిత్తం బి.కొత్తకోటకు వస్తుంటారని,ఎండలు ఎక్కువగా ఉండడంతో వారి దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.ఈ చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. **గాలివీడు :** వేసవిలో ప్రజలకు, ప్రయాణికులకు దాహం తీర్చడం కొరకే బస్టాండ్ ఆవరణంలో చలివేంద్ర ఏర్పాటు చేయడం జరిగిం దని వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎండలు విపరీతంగా పెరిగిపోయాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రయాణికులు, పాద చారుల కోసం మినరల్ వాటర్‌ను అందిస్తున్నామని చెప్పారు. ప్రజలు దాహార్తిని తీర్చుకునేందుకు చలివేంద్రాలను ఉపయో గించుకోవాలని కోరారు.

నాలుగురోడ్ల కూడలిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

## గాలివీడు పట్టణంలో విద్యుత్ శోభ

**ప్రజాశక్తి-గాలివీడు**

స్థానిక పట్టణ పరిధిలోని గేటు వద్ద నుంచి పకీరరెడ్డిగారిపల్లి దిగు భాగం వరకు పట్టణంలో ఉన్న నాలుగు లైన్ల సిసి రోడ్లకు మధ్యలో రెండు వైపులా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీదేవి పేర్కొన్నారు. రాత్రి వేళల్లో ప్రజలకు సౌకర్యవంతంగా ప్రతివీధిలో విద్యుత్ బల్బులు వెలిగేలా సోలార్ సిస్టం ద్వారా కొన్ని విద్యుత్ బల్బులను కూడా అమర్చినట్లు పేర్కొన్నారు. ప్రతి వీధిలో విద్యుత్ కాంతులు వెలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## పాఠశాలలో ఆకతాయిల విధ్వంసం

**ప్రజాశక్తి-ములకలచెరువు**

మండలం లోని రంగసముద్రం జిల్లా పరిషత్ పాఠశాలలో ఆకతాయిలు పలు వస్తువులను ధ్వంసం చేశారు. నాడు-నేడు పథకం క్రింద పాఠశాల అభివృద్ధి పనులు చేపట్టారు. తరగతి గదుల్లో టి లు ఏర్పాటు చేశారు. అలాగే నీటి కుళాయిలు అమర్చారు. పాఠశాల వదిలిన తరువాత కొందరు క్రికెట్ ఆడుతుండటంతో పాఠశాల ఆవ రణలో క్రీడలు ఆడకండి అంటూ సిబ్బంది హెచ్చరించడంతో ఆగ్రహం చిన ఆకతాయిలు రాత్రి వేళ తరగతి గదిలోని టిడి ఆవరణ లోని నీటి కొళాయిలను ధ్వంసం చేశారు. ప్రభుత్వ ఆస్తి లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగిందని ప్రధానోపా ధ్యాయుడు రామచంద్రయ్య తెలిపారు. పిటిఎం పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

---

**మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: రాజంపేట**

I.A. No.17/2024 in O.S.No:6/2024

పసుపులేటి శివప్రసాద్, తండ్రి వెంకటయ్య, డో.నెం 6/721, సరస్వతిపురం, రాజంపేట

.... పిటిషనర్/వాది

**వర్సస్**

1) ఆకుల రేణుక, భర్త అశోక్ కుమార్,
2) ఆకుల భువన శ్రీనివాస్, తండ్రి అశోక్ కుమార్,
3) ఆకుల వర్షిత,తండ్రి అశోక్ కుమార్,
4) ఆకుల తన్విస్, తండ్రి అశోక్ కుమార్, 2 నుండి 4 మైనర్లు రిప్రెజెంటెడ్ బై గార్డియన్ నెంబర్ 1 తల్లి, నివాసము, డో.నెం 6/195-1, యస్టీఆర్ కాలనీ, రాజంపేట

.... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

**నోటీసు**

పిటిషనర్ /వాది, 1వ ప్రతివాదిని 2,3,4 మైనర్ ప్రతివాదులకు గార్డియన్ గా కోరుతూ దాఖలు చేసిన పై పిటిషన్ 16/04/2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు వాయిదా ఉన్నది, మీరు కోర్టుకి హాజరై అక్షేపణలు తెలపని యెడల కోర్టు వారు మీ పరోక్షమందు పిటిషన్ తీర్మానించబడును.

బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు
**యస్.రవీంద్ర**
వాదిపరం అడ్వకేట్, రాజంపేట

---

**మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ::రాజంపేట**

O.S.No:6/2024

పసుపులేటి శివప్రసాద్, తండ్రి వెంకటయ్య, డో.నెం 6/721, సరస్వతిపురం,రాజంపేట

.... వాది

**వర్సస్**

1) ఆకుల రేణుక, భర్త అశోక్ కుమార్,
2) ఆకుల భువన శ్రీనివాస్, తండ్రి అశోక్ కుమార్,
3) ఆకుల వర్షిత,తండ్రి అశోక్ కుమార్,
4) ఆకుల తన్విస్, తండ్రి అశోక్ కుమార్,2 నుండి 4 మైనర్లు రిప్రె జెంటెడ్ బై గార్డియన్ నెంబర్ 1 తల్లి, నివాసము డో.నెం 6/195-1, యస్టీఆర్ కాలని, రాజంపేట

.... ప్రతివాదులు

**నోటీసు**

వాది, మీపై స్పెసిఫిక్ పర్ఫామెన్స్ దావా దాఖలు చేసియున్నారు. 16/04/2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు వాయిదా ఉన్నది, మీరు కోర్టుకి హాజరై అక్షేపణలు తెలపని యెడల కోర్టు వారు మీ పరోక్షమందు పిటిషన్ తీర్మానించబడును.

బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు
**యస్.రవీంద్ర**
వాదిపరం అడ్వకేట్, రాజంపేట

---

**మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు :: రాజంపేట**

I.A. No.18/2024 in O.S.No:6/2024

పసుపులేటి శివప్రసాద్,తండ్రి వెంకటయ్య, డో.నెం 6/721, సరస్వతిపురం, రాజంపేట

.... పిటిషనర్/ వాది

**వర్సస్**

ఆకుల రేణుక, భర్త అశోక్ కుమార్, డో.నెం 6/195-1, యస్టీఆర్ కాలనీ, రాజంపేట

...రెస్పాండంట్/ప్రతివాది నెంబర్ 1

**నోటీసు**

పిటిషనర్ / వాది, మీపై టెంపరరీ ఇన్‌జంక్షన్ కోరుతూ దాఖలు చేసిన పై పిటిషన్ 16/04/2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు వాయిదా ఉన్నది, మీరు కోర్టుకి హాజరై అక్షేపణలు తెలపని యెడల కోర్టు వారు మీ పరోక్షమందు పిటిషన్ తీర్మానించబడును.

బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు
**యస్.రవీంద్ర**
వాదిపరం అడ్వకేట్, రాజంపేట

---

**IN THE COURT OF THE III[rd] ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KADAPA**

**O.S.NO: 133/2024**

S. Renuka .... Plaintiff

V/s

K.Bala Pitchaiah, S/o. Chinna Pitchaiah, D.No. 176, Street No.B-50 Sarojini Nagar, Near Jyothi Chemicals Kadapa City.,

.... Defendant

**Notice**

పై కేసులో వాది ప్రతివాదిపైన బాండు బాపతుగాను పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా పై కోర్టు నందు మీ యొక్క హాజరుకు గాను 25.04.2024వ తేదిన ఉదయం 10:30గంటలకు వాయిదా వున్నది. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల పై కోర్టు నందు హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనంతట మీ పరోక్షములో తీర్మానించబడును.

యం.చక్రపాణిరాజు
అడ్వకేట్, కడప.

స్వాధీనం చేసుకున్న మద్యం బాక్సులతో పోలీసులు

## కర్ణాటక మద్యం స్వాధీనం

**ప్రజాశక్తి-ములకలచెరువు**

వేర్వేరుగా నిర్వహించిన దాడుల్లో 31 బాక్సుల కర్ణాటక మద్యం, ద్విచక్రవాహనం, కారు స్వాధీనం చేసుకున్నట్లు ములకల చెరువు సిఐ తమ్మిశెట్టి మధు, సెబ్ సిఐ రాంమోహన్‌లు తెలిపారు. తంబళ్లపల్లె మండలం, జుంజురపెంట పంచాయతీ, కమ్మవారిపల్లికి చెందిన కె.ప్రతాప్, గణేష్, గోపిదిన్నె పంచాయతీ, కొత్తపల్లికి చెందిన వెంకట రమణారెడ్డి కర్ణాటక మద్యం తరలి స్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడులు నిర్వహిం చినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ములకల చెరువు మండలం, గూడుపల్లి క్రాస్‌లో నిందితులను అరెస్టు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పిటిఎం మండలం, కమ్మచెరువుకు చెందిన ఆనంద్‌అలియాజ్ శ్రీరాములు, శ్రీసత్య సాయి జిల్లా, బొంతలపల్లికి చెందిన వెంకటరమణలను గొల్లపల్లి వద్ద అదుపులోకి తీసుకొని మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో రూ.2 లక్షలు విలువైన 31 బాక్సుల మద్యం, కారు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్‌ఐలు తిప్పేస్వామి, రవీం ద్రబాబు, శివకుమార్, సిబ్బంది వెంకటేష్, సిరాజ్, నరసి సంహులు, రంగనాయక్, కిరణ్, మణి పాల్గొన్నారు.

కేంద్రబలగాలతో కవాతు నిర్వహిస్తున్న ఎస్‌ఐ

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**ప్రజాశక్తి-చిన్నమండెం**

ఓటర్లు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్‌ఐ రమేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి పంచాయతీలోని శ్రీరామ్ నగర్‌కాలనీ, శ్రీనివాసపురం, కలిబండ గ్రామాల్లో కేంద్ర బల గాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ఓటర్లు తమ ఓటుహక్కును స్వేచ్ఛా యుత వాతావరణంలో వినియోగించుకునే అవ గాహన కల్పించేందుకు కవాతు నిర్వహించామని తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘాను పటిష్టపరచినట్లు తెలిపారు.

## కంచలేని ట్రాన్స్‌ఫార్మర్

### -పొంచి ఉన్న ప్రమాదం

**ప్రజాశక్తి-పులివెందుల టౌన్**

రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

పట్టణ పరిధిలోని నగరిగుట్ట వాటర్ ట్యాంక్ దగ్గర రోడ్డు పక్కన కంచలేని ట్రాన్స్‌ఫార్మర్ వల్ల ప్రమాదం పొంచి ఉంది. నిత్యం ఈ మార్గంలో రాకపోకలు ఎక్కువగా ఉండడంతో రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్ ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా చిన్నపిల్లలు ఆటలు ఆడుకునే సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరికి వెళ్ళినప్పుడు విద్యుత్ షాక్ గురై ప్రమాణం జరగవచ్చు. ఈ ప్రాంతంలో పాడి రైతులు ఎక్కువగా ఉన్నందున పశువులు ఈ సమీపంలో ఎక్కువగా తిరుగుతూ ఉంటాయి, ఏసమయంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. ప్రమాదం జరిగితే గాని అధికారులకు సమస్యలు గుర్తుకు రావని ప్రజలంటున్నారు .ఇప్పటికైనా విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేసి ప్రమాణాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఆటో స్టాండ్‌ను తలపిస్తున్న ఆర్‌టిసి బస్టాండ్

- బస్టాండ్ ఆవరణంలో వెలసిన దుకాణాలు
- బస్సులు వెళ్లాలంటే అన్నీ అడ్డంకులే
- పట్టని అధికారులు

బస్టాండ్ ఆవరణంలో ఉన్న ఆటోలు, ప్రయివేట్ వాహనాలు

**ప్రజాశక్తి-కలకడ**

మండల కేంద్రమైన కలకడ బస్టాండ్ ఆవరణం ఆక్రమణకు గురవుతుందని స్థానికులు పేర్కొన్నారు. కలకడ బసాండ్‌కు పీలేరు, రాయచోటి, కడప, జమ్మలమడుగు, పులి వెందుల, బద్వేల్, చిత్తూరు తిరుపతి, మదనపల్లి, తదితర డిపోలకు చెందిన బస్సులు వస్తూ పోతూ ఉంటాయి. బస్టాండ్ ఆవరణంలో ఆటోలు, దుకాణాలు ఏర్పాటు చేయడంతో బ స్సులు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రయా ణికులు ఇబ్బందులకు గురతున్నారని తెలిపారు. బస్సుల కోసం బస్టాం డ్ ఆవరణంలో నిలుచుకోడానికి కూడా స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణీకులు ఆవేదన చెందు తున్నారు. ఆటోలు ఒకవైపు, మరోవైపు పూలు, పండ్ల దుకా ణాలు ఉండటంతో ఇబ్బందులు తప్పడం లేదని చెబు తున్నా రు. బ స్టాండ్ ఆవరణం రద్దీగా ఉండ టంతో ఒక బస్సు బ స్టాండ్‌లోకి వెళితే, మరో బస్సు వెళ్లాలంటే బస్టాండ్ బయట ఉన్న చిత్తూరు- కర్నూలు జాతీయ రహదారిపై నిలుచు కోవ లసిన దుస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఇంత జరుగు తు న్నా బస్టాండ్ పరిధిలో ఉన్న దుకాణములకు అద్దె తీసుకుం టు న్నారు కానీ సౌకర్యాలు మాత్రం అంతంత మాత్రమేనని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌టిసి యాజ మాన్యం ఇక్కడ కంట్రోలర్‌ను ఏర్పాటు చేయలేదని, ఒకవేళ కంట్రోలర్‌ను ఏర్పాటు చేసినప్పటికీ కొద్దిరోజులు ఉంచి తర్వాత తొలగించడం జరుగుతుందని చెప్పారు. దుకాణాలు, ఆటోలు, ప్రయివేట్ వాహనాలు బస్టాండ్ ఆవరణములకు వస్తూ పోతూ ఉండటం వల్ల రద్దీ ఏర్పడి తిప్పలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయా ణీకులకు ఇబ్బం దులు లేకుండా ఆటోలు, దుకాణాలను ఖాళీ చేయించాలని స్థానిక ప్రజలు, ప్రయాణీకులు కోరుతున్నారు.

# బిసిల సంక్షేమం టిడిపితోనే సాధ్యం :'మండిపల్లి'

మాట్లాడుతున్న రాంప్రసాద్‌రెడ్డి

**ప్రజాశక్తి-చిన్నమండెం**

బిసిల సంక్షేమం టిడిపితోనే సాధ్యమని రాయ చోటి అసెంబ్లీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్ర సాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నమండెం కస్పాలో షేక్ అలీబాషా ఇంటిదగ్గర బిసి ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి హాజరైన రాంప్రసాద్‌రెడ్డి మాటా డుతూ టిడిపి, జనసేన, ఎన్డిఎ కూటమితోనే బిసిల అభ్యున్నతి సాధ్యమవుతుందని అన్నారు. టిడిపి బిసిల ప్రభుత్వమని సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు మరింత మెరుగు పరిచేలా కృషి చేస్తానని హామీనిచ్చారు. బిసిల రిజర్వేషన్ శాతాన్నిని తగ్గించి వారి రాజకీయ ఎదుగుదలకు అడ్డంపడ్డ ప్రభుత్వం వైసిపి అని గుర్తుచేశారు. గతంలో కూడా టిడిపి బిసిలను వారి రాజకీయ ఎదుగుదలకు ప్రత్యేక భూమిక పోషించిందని అన్నారు. మండలంలో వ్యవసాయం పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న బిసి కుటుంబాలు ఎక్కువగా నివసిస్తున్నాయని పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే ఇక్కడి వారందరికీ సాగునీరు, తాగునీరు అందిస్తామన్నారు.చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే వ్యక్తిని కాదని ఆయన ఏద్దేవా చేసారు. టిడిపి అధికారం లోకి రాగానే మండల బిసిలకు సింహాభాగాన్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. నాలుగు పర్యాయాలు గెలిచిన స్థానిక వైసిపి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మండలంలోని బిసిలకు ఏమిచేశారో చెప్పాలన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ప్రత్యేక బిసి రక్షణ చట్టం అమలులోకి తీసుకవచ్చి వైసిపి బానిస సంకెళ్ళ నుండి బిసిలకు విముక్తి కలిగిస్తామని చెప్పారు.ఎవరితోనూ వ్యక్తిగత తనకు ఎటువంటి విభేదాలు లేవని అనునిత్యం కార్యకర్తలకు, అభిమానులకు అండగా వున్నానని పేర్కొన్నారు. అవినీతి లేని పాలన కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. తనకు ఒక్కసారి అవకాశం అందిస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని పేర్కొన్నారు. మండలాభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. టిడిపితోనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. టిడిపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. అనంతరం చిన్నమండెం మాజీ ఎంపిటిసి షేక్ అలీభాషా 200 మైనార్టీ కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. వీరందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల బిసి, మైనార్టీ నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో 'నల్లారి' సోదరులు

కలికిరి :ఇఫ్తార్‌విందులో కిరణ్‌కుమార్‌రెడ్డి, కిషోర్‌రెడ్డిలు

రైల్వేకోడూరు : ఇఫ్తార్‌విందును వడ్డిస్తున్న రూపానందరెడ్డి

**ప్రజాశక్తి-కలికిరి**

రంజాన్ పండుగను పురష్కరించుకొని స్థానిక ఎఎంసి కల్యాణమండపంలో కలికిరి ముస్లిం మైనార్టీల ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పీలేరు టిడిపి ఎమ్మె ల్యే అభ్యర్థినల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ఆయన సోదరుడు మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డిలు పాల్గొని ప్రార్ధనలు చేశారు. ముస్లిం మైనార్టీలతో సహ పంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండగ మత సామరస్యానికి నిదర్శనమని, కుల మతాలకతీతంగా రంజాన్ పండగను హిందూ, ముస్లిం సోదరులు కలిసిమెలిసి పండుగ జరుపుకోవడం శుభ పరిణామమని అన్నారు. కార్యక్ర మంలో టిడిపి సీనియర్ నాయకులు, చంద్రారెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతాప్‌కుమార్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, ముస్తఫా హజరత్, మాజీ ఎంపిటిసి జనార్ధన్ గౌడ్, మాజీ జడ్‌పిటిసి గ్రహంతోల్ల మాలతి, టిడిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు:** పట్టణంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముక్కారూపానంద రెడ్డి ముస్లిం సోదరులకు మంగళవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాసం పాటిస్తారని అలాంటి ముస్లిం సోదరులకు తనవంతుగా ఒకపూట ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

డాక్టర్ హసీనా

## గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

### - డాక్టర్ హసీనా వెల్లడి

**ప్రజాశక్తి-బి.కొత్తకోట**

గర్భిణులు పోషకాహారం బాగా తీసుకున్నప్పుడే పుట్టబోయే బిడ్డలకు సురక్షితమని డాక్టర్ హసీనా తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో చాలా మంది గర్భవతులు గర్భం దాల్చినప్పుడు నిర్ధారణకు వచ్చినప్పుడు మేము జాగ్రత్తలు చెప్పి రక్త పరీక్షలు చేసి,రక్తం వృద్ధి చెందాలంటే పోషక ఆహారం తీసుకొని ఐరన్ టాబ్లెట్లు వాడాలని సూచించడం జరుగుతుందన్నారు. ప్రతినెలా పరీక్షలు చేయించుకోవాలని సూచించి నప్పటికీ మండలంలో చాలామంది గర్భం దాల్చి నిర్ధారణ చేసుకొని ప్రతి నెల పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల వారి బిడ్డ ఎదుగుదల సరిగ్గా లేకపోవడం,తల్లికి రక్తం తక్కువ ఉండడం వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. కాన్పు సమయంలో వచ్చిన వారు ఎప్పుడో గర్భం దాల్చినప్పుడు వస్తారు కానీ మళ్ళీ పరీక్షలకు రాకపోవడం డెలివరీ టైంలో సమస్యలను గుర్తించడం జరుగుతుందన్నారు.

అన్నం ప్యాకెట్లు అందజేస్తున్న హీరో మహేష్

## సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉంది

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

ఉగాది పండుగను పురస్కరించుకొని పట్టణంలోని యాచకులకు మంగళవారం మా ఊరి సినిమా హీరో పులివెందుల మహేష్, శ్రావణ్ మాస్టర్ గొడుగులు, చెప్పులు, అన్నం ప్యాకెట్లు, వాటర్ బాటిల్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం, శివాలయం, తదితర ప్రాంతాల్లో ఉన్న యాచకులకు గొడుగు, అన్నం ప్యాకెట్లు తదితర వస్తువులను అందజేశారు. ం వారు మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేసిన ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ట్రస్టుకు ప్రజలు చేసిన సహాయార్థం, తన కొంత సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజా ట్రస్టుకు ప్రజలు చేసిన సాయంతో అన్ని వస్తువులు కొనుగోలు చేసి పంపిణీ చేశామన్నారు. అభాగ్యులను సేవా కార్యక్రమాలు చేయడం సంతోషకంగా ఉందన్నారు. ఈనెల 11న రంజాన్ పండుగను పురస్కరించుకొని మిగిలిన వారికి కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, షఫీ (రొట్టెగాడు) పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న మట్టి కుండలు

## అందుబాటులో లేని మట్టి - 'ఉపాధి' కూలీలుగా మారుతున్న వైనం - ఆందోళనలో శాలివాహనులు - అరకొరగానే చలివేంద్రాలు

**వేసవి ఎండల తీవ్రతకు మనిషికి దాహం వేసిందంటే సరాసరి వెళ్లేది మంచినీటి కోసం కుండ వద్దకే. అందుకే మట్టికుండను పేదవాని ఫ్రిజ్ అంటారు. కాని నేటి ఆధునిక సమాజంలో మట్టికుండలు కనుమరుగైపోతున్నాయి. ఈ వృత్తిపై ఆధారపడిన శాలివాహనుల జీవితాలు అగమ్యగోచరంగా తయారయ్యారు. వేసవి వచ్చిందంటే మట్టి కుండలకు చాలా గిరాకీ ఉండేది. గతంలో శాలివాహనులు కుండలు తయారు చేసి ఆర్థికంగా కొంత బలపడేవారు. వేసవిలో సంపాదించుకున్న డబ్బులు ఏడాది పాటు వాడుకుంటూ వర్షాకాలం, చలికాలంలలో కూలీ నాలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. గతంలో పేద మధ్యతరగతి ప్రజలతో పాటు ఉన్నత వర్గాలకు చెందిన వారు కూడా మట్టి పాత్రలపై మక్కువ చూపేవారు. ప్రస్తుతం మార్కెట్లోకి ప్లాస్టిక్ వస్తువులు, వాటర్ క్యాన్లు, ఫ్రిజ్లు రావడంతో మట్టి కుండల వాడకం రాను రాను తగిపోయింది.**

ప్రజాశక్తి-రాయచోటి

మార్చి, ఏప్రిల్, మే నెలలో ఎండలు విపరీతంగా ఉంటాయి. ఇంటి నుంచి బయటకు వస్తే చల్లని నీరు తాగాలనిపిస్తుంది. మట్టి కుండలో ఉండే నీరు చల్లగా రుచికరంగా ఎంతో దాహాన్ని తీరుస్తాయి. నేడు మట్టి కుండలు కొనే వాళ్ళు వారు సంఖ్య కాలక్రమేన తగ్గుతుంది. మట్టి కుండలకు గిరాకీ ఉండే వేసవిలో కూడా అంతంతమాత్రంగా కుండలు కొనుగోలు ఉండ డంతో ఈ వృత్తిపై ఆధారపడిన ఎన్నో కుటుంబాలు శాలివాహనుల జీవితాలు ఆయో మయంగా మారాయి. ప్రభుత్వాలు ఈ వృత్తిదారులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం ఆదుకోకపోవడం వల్ల కులవృత్తులు వారు రానురానూ కనుమ రుగవుతున్నారు. చేతి వృత్తుల పనివారికి ప్రోత్సహించి వారి వృత్తులు కనుమరు కాకుండా చూడాల్సిన బాధ్యత ఎంతో ఉంది. లేకుంటే రాబోవు రోజుల్లో మట్టి కుండ అని బొమ్మల ద్వారా రాబోవు తరాలకు చూపించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కుండలకు కావలసిన బంకమట్టి గతంలో గ్రామీణ ప్రాంతాలలో దొరికేది. నేడు ఉన్న మట్టిని కూడా ఎక్కడ పడితే అక్కడ గృహ నిర్మాణాలకు, లేఔట్లకు తరలించడం వల్ల మట్టి కనిపించడం లేదు. కుమ్మరులు మట్టికుండల తయారీ కావలసిన మట్టి దొరకక పోవడంతో చేసేదిలేక నేడు చాలా మంది ఇతర పనులు కూలీలుగా మారుతున్నారు.

**అరకొరగానే చలివేంద్రాలు**

ఎండాకాలం వచ్చిందంటే చాలా మంది ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాలలో మట్టికుండలతో ఉచిత మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తారు. గతంలో ఎక్కడపడితే అక్కడ చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారు. ప్రస్తుతం కొన్ని స్వచ్ఛంద సంస్థలు కూడా చలివేంద్రాలను జిల్లాలో రాయచోటి, రాజలపేట, రైల్వేకోడూరు, పీలేరు, మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గం, మండల కేంద్రలలో కూడా ఏర్పాటు చేసే వారు. మట్టి కుండల తయారీ గతంలో కంటే నేడు కొంత మేర తగ్గుతుంది. ఎందుకంటే కుండలు కొనే వారి సంఖ్య గణనీయంగా తగ్గడంతో చేసేవారు కూడా కుండలు అమ్ము పోకపోవడంతో ఈ కుండల తయారీకి ముగ్గు చూపడం లేదు.

**కుండలకు అరకొరా గిరాకీ**

మట్టి కుండలకు కొన్ని చోట్ల అర కొర గిరాకీ ఉంది. మట్టి కుళాయి కుండ రూ.200 నుంచి 400, సాధారణ కుండ రూ.180 నుండి 500, వాటర్ బాటిల్ రూ.250, హుండీ రూ.60, పూల కుండి రూ.180, మట్టి ప్రమిదలు, ఇతర మట్టి వస్తువుల ను అమ్ముతున్నారు. అంగళ్లు, మైదుకూరు, ప్రొద్దుటూరు, కడప ప్రాంతాల నుంచి తెచ్చుకొని మారుబేరాలకు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొనేవారు వస్తే ఆ అమ్ముడుపోతే నాలుగు రూపాయలు, తమకు వస్తుందని అమ్ముడుపోకపోతే ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ అమ్మకం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందిని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వడదెబ్బ తగలకుండా..**

వేసవి కాలంలో కాసేపు బయట తిరిగినా, వడగాలులు మన శరీరాన్ని తాకినా వడదెబ్బ తగులుతుంది. అలా జరగకూడదంటే మట్టి పాత్రల్లో నిల్వ చేసిన నీరును తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ నీళ్లు శరీరంలోని గ్లూకోజ్ స్థాయుల్ని అదుపులో ఉంచి వడదెబ్బ నుంచి మనల్ని కాపాడతాయంటున్నారు. ఈ కాలంలో ప్రజలు బయటకు వెళ్లేప్పుడు ప్లాస్టిక్ బాటిల్స్‌లో మంచి నీరు తీసుకెళ్లకుండా మట్టి బాటిల్స్ నీరు తీసుకెళ్తే మంచిది. ప్లాస్టిక్‌లో కొన్ని విష రసాయనాలు మన శరీరానికి హాని చేస్తాయిని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**పట్టణానికి వెళ్లాలంటే భయమేస్తోంది**

గ్రామీణ ప్రాంతాల నుండి ఏదైనా పనుల కోసం పట్టణానికి వెళ్లాలంటే ఎండలతో భయమేస్తుంది. గతంలో వాటర్ ప్యాకెట్లు అమ్మేవారు. ప్రస్తుతం వాటర్ ప్యాకెట్లను నిషేధించారు. వాటర్ బాటిల్ కొనుగోలు చేసి నీరు తాగాల్సిందే పరిస్థితి ఏర్పడింది. ప్రజలు తిరిగే ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి.

**- రెడ్డప్ప, గ్రామస్తుడు, మద్దెలవాడ్లపల్లి.**

**మట్టి పాత్రల వాడకం తగ్గింది**

మట్టితో తయారు చేసిన పాత్రలు వాడకం చాలా తగ్గింది. గతంలో మట్టి కుండలకు వ్యాపా వ్యాపారం బాగా ఉండేది.తను 25 ఏళ్లుగా మట్టి కుండల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాను. రానురాను వ్యాపారం తగ్గుముఖం పడుతుంది. రోజంతా ఇద్దరు మనుషులు వ్యాపారం చేస్తున్నాం. రోజంతా వ్యాపారం జరిగితే ఖర్చులు పోను రూ.500 నుండి 800 వరకు వస్తుంది. ప్రభుత్వం కులవృత్తి చేసే వారందరికీ ఆర్థిక సాయం అందిస్తుంది.వారి తో పాటు మాకు కూడా ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలి.

**- పట్నం నాగరాజు, మట్టి కుండల వ్యాపారి, రాయచోటి.**

చమర్తిని సన్మానిస్తున్న ఊటుకూరు గ్రామస్తులు

## రాష్ట్రంలో రాక్షస పాలన

### - టిడిపి జిల్లా అధ్యక్షులు 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ వికృత క్రీడ నుంచి ప్రజలకు విముక్తి కలగాలని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఊటుకూరు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంతో ప్రజలు విసుగు చెందారన్నారు. రోజురోజుకు ఎన్‌డిఎ కూటమికి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికలలో విజయం సాధిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో సుపరిపాలన అందించడమే ఎన్‌డిఎ కూటమి ధ్యేయమని పేర్కొన్నారు. అంతకుముందు గ్రామ ప్రజలు చమర్తి జగన్ మోహన్‌రాజును శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, యువ నాయకులు పరుశురాం నాయుడు, సూర్యానారాయణ రాజు, నాయకులు సాలువ కొండయ్య రాజు, జగదాపి సుబ్రహ్మణ్యం, బాలరాజు సుబ్రహ్మణ్యం రాజు, వేల్పుల బాల, లవిడి మృగరాజు, సుధీర్ రాజు, హరి పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులు సేవా కార్యక్రమాల్లోనూ స్వఛ్ఛంద సంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా సామాజిక సేవా కార్యక్రమాలలోనూ ముందు వరుసలో ఉంటూ సమాజం పట్ల తమ సేవా భావాన్ని చాటుకుంటున్నారు. ఎల్‌నినో ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాలలోనూ మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని డివిజన్ కేంద్రమైన రాజంపేటకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే ప్రయాణికులు, వినియోగదారుల సౌకర్యార్థం మంగళవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాజంపేట పాత్రికేయులు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వద్ద కడప-రాజంపేట ప్రధాన రహదారిలో మంచినీటి చలివేంద్రంతో పాటు చల్లటి మజ్జిగను ఏర్పాటు చేసి దాహార్తులైన వారిని గుర్తించి అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను గుర్తించి అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించడంతోపాటు వర్తమాన పరిస్థితులను ద ృష్టిలో ఉంచుకొని ప్రజా శ్రేయస్సు కోసం తమ వంతు క ృషి చేయాలన్నదే రాజంపేట పాత్రికేయుల లక్ష్యమని తెలియజేశారు. రేపు గురువారం రోజున జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన బలిజ పల్లె గంగమ్మ జాతర పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు, బాటసారుల సౌకర్యార్థం మంచినీటితోపాటు చల్లటి మజ్జిగను అందజేయనున్నట్లు తెలియజేశారు. వేసవికాలం ముగిసే వరకు మంచినీటి చలివేంద్రాన్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శ్రీ అన్నమయ్య ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బచోటి భాస్కర్, విక్రమ్, అశోక్ రెడ్డి, కళ్యాణ్, పాల ప్రకాష్, కార్తీక్, సుబ్బ నరసయ్య, మందా శివ, చౌడవరం నరసింహ, సునీల్, దుర్గయ్య, వెంకట సుబ్బయ్య, నరేష్, మధుసూధన్, తదితరులు పాల్గొన్నారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న పాత్రికేయులు

## వాలంటీర్లకు రూ.10 వేలు హామీపై హర్షం

ప్రజాశక్తి-రాయచోటి

ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న వాలంటీర్లకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నెలకు రూ.5 వేల నుండి రూ.10 వేలకు పెంచి ఇస్తామని చెప్పడం హర్షణీయమని రాజంపేట పార్లమెంట్ టిడిపి మాజీ కార్యదర్శి కూనాసి సుబ్బరాజు యాదవ్, రంగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నాగిరెడ్డి అన్నారు. మంగళవారం వారు రాయచోటిలో మీడియాతో మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే వాలంటీర్లను తొలగిస్తారని వైసిపి నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని చంద్రబాబు తిప్పికొడుతూ తాము అధికారంలోకి గౌరవేతనం రూ.10 వేలకు పెంచుతామని ప్రకటించడంతో వాలంటీర్లలో ఆనందోత్సహాలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ప్రజలకు సేవ చేసే వాలంటీర్లకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని చంద్రబాబు చెప్పడం ఆయన గొప్ప మనస్తత్వానికి నిదర్శనమన్నారు. వాలంటీర్లను ఎట్టి పరిస్థితుల్లో తొలగించమని,వారిని తిరిగి యధావిధిగా కొనసాగిస్తామని చంద్రబాబు భరోసా ఇవ్వడంతో వాలంటీర్లలో కొత్త ఆశలు చిగురించాయన్నారు.అందులోనూ తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ రోజున చంద్రబాబు ప్రకటించడంపై వాలంటీర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లప్పుడూ కార్మికులకు, కర్షకులకు, ఉద్యోగులకు అండగా ఉంటుందని,వైసీపీ ప్రభుత్వం లాగా దోచుకో దాచుకో అనే విధంగా అవినీతి, అక్రమాలు అరాచకాలు, దౌర్జన్యాలు టిడిపిలో ఉండవన్నారు.

## 'కాంగ్రెస్ పార్టీని ఆదరించండి'

ప్రచారం నిర్వహిస్తున్న అల్లా బకాష్

ప్రజాశక్తి-రాయచోటి

నియోజకవర్గంలోని వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలను ఆశీర్వదించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అల్లా ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం అల్లాబకాష్ స్థానికంగా ఉన్న బండ్లపెంట దివాని సాహెబ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థన చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ 9 గ్యారంటీలు గడప గడపకు వెళ్లి ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు. దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న నియంత పాలకుల నుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడగలిగే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన అన్నారు. రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని దివాన్ సాబ్ వీధి,నాయసాబ్ వీధి, వాల్మీకి స్ట్రీట్, గాంధీ బజార్, మార్కెట్ వీధుల్లో ప్రచారం చేశారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ మీద మంచి స్పందన రావడంతో కార్యకర్తల్లో మరింత ఉత్సాహంతో ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ, రాయచోటి పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీ, రాయచోటి మండల అధ్యక్షుడు నూరుల్లా, డిసిసి జనరల్ సెక్రటరీ మహమ్మద్ అలీఖాన్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అమీర్ భాష, డిసిసి జనరల్ సెక్రటరీ చాన్ బాషా సుండుపల్లె మండల అధ్యక్షుడు ఆఫీజ్ వుల్లా, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ షబ్బీర్,జావేద్, ఫయాజ్, సమ్మర్, రియాజ్ స్థానిక మహిళ నాయకులు ఫాతిమా, మక్బూల్ జాన్, షాజిదా షాహిదా, కరీనా, నశిబున్, ఆరిఫా, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పచ్చడి పంచుతున్న అపస్ నాయకులు

## ఘనంగా 'అపస్' ఉగాది వేడుకలు

**ప్రజాశక్తి - చక్రాయపేట**

ఈ ఉగాది అందరికీ శుభాలను కలిగించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ( అపస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనేయ ప్రసాద్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం చక్రాయపేట మండల శాఖ ఆధ్వర్యంలో నాగుల గుట్టపల్లిలో ఉగాది పండుగను పురస్కరించుకుని ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడి వితరణ చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ ఈ క్రోధి నామ సంవత్సరంలో మనమందరం స్నేహంతో, విద్వేష రహితులమై, మైత్రి భావంతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు రాధాకృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరరెడ్డి, జిల్లా కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, మండల కోశాధికారి మల్లేశ్వరయ్య పాల్గొన్నారు.

### వాసవీక్లబ్ ఆధ్వర్యంలో..

**దువ్వూరు :** స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కొత్త సంవత్సరం ఉగాది సందర్భంగా ప్రజలందరికీ ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ప్రెసిడెంట్ దేవతి ఉపేంద్ర మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేశామన్నారు. ఇలా ప్రజలకు అవసరమయ్యే, అన్ని అవసరాలు ఇప్పటికే చలివేంద్రాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, అధ్యక్షులు ఆరవేటి సుబ్బారావు, ఆరవేటి రవీంద్రనాథ్, ఈపూరి సత్యనారాయణ, ఈపురి శివయ్య, కందుకూరి మహేంద్ర పాల్గొన్నారు.

## గండిలో ఖాజీపేట వాసి అన్నదానం

**ప్రజాశక్తి - ఖాజీపేట**

ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా పేరుగాంచిన గండి వీరాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఖాజీపేట మండలం సిద్ధాంతపురం గ్రామానికి చెందిన పుల్లవుల ఆంజనేయులు, బుజ్జి అన్నదానం నిర్వహించారు. ఉగాది నూతన సంవత్సర పర్వదిన శుభ సందర్భంగా అన్న దానం కార్యక్రమం ఏర్పాటుకు తాము ముందుకు వచ్చామని దాతలు తెలిపారు. ఇలాంటి పుణ్య కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు.

## సంక్షేమ రథసారథి సిఎం జగన్

### ఇంటింటి ప్రచారంలో వైసిపి నేతలు

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

పేదల పక్షపాతి, సంక్షేమ పథకాల రథసారథి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్ పర్సన్ బడిగించల విజయలక్ష్మీ కోరారు. మంగళవారం కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, జమ్మలమడుగు శాసనసభ్యులు డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి ఆదేశానుసారం పట్టణంలోని నెహ్రూనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గడపకు ఏదో ఒక రకమైన సంక్షేమ పథకాన్ని అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజలు బాగుండాలంటే మళ్లీ ఎమ్మెల్యేగా సుధీర్ రెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బడిగించల చంద్రమౌళి, ఆకుల బాబా పాల్గొన్నారు.

ప్రచారంలో విజయలక్ష్మి, చంద్రమౌళి

# దాహం..దాహం

## బిందె నీటి కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిందే.. వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లాల్సిందే

ట్యాంకర్ వద్ద నీటి కోసం వేచి ఉన్న మహిళలు

**ప్రజాశక్తి - చాపాడు**

మైదుకూరు పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది నీటి కటకట ఏర్పడింది. మార్చి ప్రారంభం నుండే మున్సిపాలిటీలో నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏప్రిల్ ప్రారంభమైనప్పటి నుండి సమస్య మరింత తీవ్రమైంది. రెండు, మూడు రోజులకు ఒకసారి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపడితే వాటికోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని పాత పాలెంలో ప్రజలు తాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు. నెల రోజుల క్రితం మోటర్ చెడిపోవడంతో నీరు పూర్తిగా సరఫరా కాలేదు. దీంతో గ్రామానికి చుట్టుపక్కల ఉన్న పంట పొలాల్లో మోటర్లు ఆడుతున్న సమయంలో నీటిని తెచ్చుకుంటూ ఇబ్బందులు పడేవారు. ప్రజల నుంచి ఒత్తిడి అధికం కావడంతో మున్సిపాలిటీ అధికారులు బోరును సిద్ధం చేశారు. అయితే నీటి సరఫరాలో మాత్రం ఎలాంటి మార్పు లేక.. ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో తగ్గిపోయాయి. పూర్తిగా నీరు అడుగంటింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన మున్సిపాలిటీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ముందుచూపు లేకపోవడం వల్ల తాగునీటి ఎద్దడి ఏర్పడిందని ప్రజలు పేర్కొంటున్నారు. రిజర్వాయర్లలో నీటిమట్టం అందుబాటులో ఉన్న సందర్భంలో మైదుకూరు చెరువుకు నీటిని నింపి ఉంటే ప్రస్తుతం మైదుకూరు చుట్టూ పరిధిలో భూగర్భ జలాలు తగ్గేవి కావని అంటున్నారు. అలాగే పెన్నా నది నుండి మైదుకూరుకు నీటిని అందించే ములపాకు పథకానికి ముందస్తుగా మరమ్మతులు చేపట్టి ఉంటే సమస్య ఉండేది కాదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అందుబాటులో ఉన్న బోర్లను రిపేరు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. అవకాశంలేని వార్డుల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### సమస్యను పరిష్కరించడంలో విఫలం

తాగునీటి సమస్యను పరిష్కరించడంలో అధి కారులు పూర్తిగా విఫలమయ్యారు. వార్డులో నీటి సమస్య అధికంగా ఉంది. పది రోజులుగా నీరు విడుదల చేయలేదు. ప్రస్తు తం వారానికి రెండు రోజులు మాత్రమే ట్యాంకర్ ఏర్పాటు చేసి నప్పటికీ, నీటి సరఫరా సరిగా అందడంలేదు. తాగునీటి సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలి.

**- సుబ్బమ్మ, ప్రొద్దుటూరు రోడ్డు, మైదుకూరు**

### వ్యవసాయ బోర్ల వద్దకెళుతున్నాం..

ఇంటి అవసరాలకు నీటి కోసం వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. బిందెలతో ఎక్కువ దూరం నుంచి నీటిని తెచ్చుకోవాలంటే కష్టంగా ఉంది. గత పది రోజుల నుంచి నీటి సమస్య తీవ్రమైంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపడితే సమస్యలు ఉండవు.

**- నారాయణమ్మ, పాతపాలెం**

## దీర్ఘకాల సమస్యలకు హోమియోపతి చక్కటి పరిష్కారం

### నేడు ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా..

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు**

డాక్టర్ విక్రాంత్ తేజ

ప్రతీది కలుషితమైన నేటి సమా జంలో దీర్ఘకాలిక సమస్యలు అధికమ వుతున్నాయి. ఇలాంటి వ్యాధులకు హోమి యోపతి వైద్యం ద్వారా చక్కటి పరిష్కారం లభిస్తుందని ప్రముఖ హోమి యోపతి వైద్యులు డాక్టర్ విక్రాంత్‌తేజ అన్నారు. బుధవారం ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా డాక్టర్ విక్రాంత్‌తేజ 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. మధుమేహం, బి.పి., పార్శ్వపు నొప్పి, అస్తమా, అలర్జీ, శ్వాసకోస సంబంధిత వ్యాధులు, పైల్స్, ఫిస్టులా ఈ వైద్యం ద్వారా పూర్తిగా నయమవుతాయన్నారు. అండాలలో గడ్డలు పూర్తిగానయమై సంతాన సాఫల్యం కలుగుతుందన్నారు. నిద్రలేమి వల్ల కలిగే సమస్యలు నయం చేస్తుందన్నారు. సైనసైటిస్ పూర్తిగా నయ మవుతుందన్నారు. టైఫాయిడ్ జ్వరానికి చక్కటి పరిష్కారం ఉందన్నారు. బొల్లి, కాళ్లలో ఉబ్బిన సిరలు (వెరికెన్‌వైన్స్) నయం అవుతాయన్నారు. కాళ్లలో రక్తప్రసరణ సరిగ్గా జరుగక ఏర్పడే సమస్యలకు శాశ్విత పరిష్కారం ఉందన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి మందులు వాడాల్సి ఉంటుందన్నారు. ఈ మందులు చౌకగా, సులభంగా లభిస్తామన్నారు. ప్రకృతి సహ జంగా లభించే ఈ మందులు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. ఎలాంటి దుష్ఫలితాలు ఉండవన్నారు. హోమియోపతి సహజమైన వైద్యం అన్నారు. ఇదివరకే ఉన్న వ్యాధులకు ఇంగ్లిష్ మందు లుగాని వాడినట్లయితే ఎలాంటి సందే హం లేకుండా హోమియో మందులు వాడొచ్చన్నారు. ఈ మందులు చాలా సురక్షితమన్నారు. 1796లో జర్మన్ వైద్యుడు శ్యామ్యూన్ హానెమాన్ ద్వారా ఈ వైద్యం వెలుగు చూసింది. 19వ శతాబ్దంలో అత్యంత ప్రజాదరణ పొంది 2001లో భారతదేశంతోపాటు మెక్సికో, పాకిస్తాన్, శ్రీలంకతో సహా అనేక దేశాల జాతీయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలోనికి చేర్చబడిందని డాక్టర్ వివరించారు. ప్రతి సమస్యకు హోమియోపతిలో చక్కటి పరిష్కారం ఉందన్నారు. చక్కెరగోళీల్లా ఉండే ఈ మందులు పెద్ద జబ్బులను సైతం నయం చేస్తాయన్నారు. దైనందిక జీవితంలో వచ్చే వ్యాధులకు హోమియో వైద్యం చక్కటి పరిష్కారం చూపుతుందని డాక్టర్ విక్రాంత్ తేజ తెలిపారు.

## 'రుణమాఫీ' రైతులకు వరం : పిసిసి

**ప్రజాశక్తి - వేంపల్లె**

వ్యవసాయ రుణమాఫీ పథకం రైతులకు వరమని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం ప్రారంభమైందని చెప్పారు. 10 సంవత్సరాల అరణ్యవాసం ముగిసి ఎపిలో మళ్లీ అధికారంలోకి రాబోతున్నామన్నారు. మహాలక్ష్మి పథకం మహిళలకు వరమన్నారు. గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీకి విజయ సోపానాలన్నారు. ఉగాది, రంజాన్ పండుగలను పురష్కరించుకొని బస్సు న్యాయ యాత్రకు విరామం ఇచ్చినట్లు చెప్పారు. మళ్లీ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిల ఈనెల 12న పులివెందుల నియోజకవర్గంలో, 13న జమ్మలమడుగు, ప్రొద్దుటూరు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారన్నారు. కాంగ్రెసు చేపట్టిన బస్సు యాత్రకు ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తోందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రా ల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం ప్రారంభమైందని తులసిరెడ్డి తెలిపారు. తెలుగు తల్లి ముద్దుబిడ్డలందరికీ నూతన తెలుగు సంవత్సర, శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ధృవకుమార్‌రెడ్డి, రామకృష్ణ, ఉత్తన్న, అమర్, బాలం సుబ్బరాయుడు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ఇంటింటి ప్రచారం చేస్తున్న టిడిపి నేతలు

## టిడిపిని ఆదరించండి

**ప్రజాశక్తి - మైదుకూరు**

భావితరాల భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపించాలని ఏడవ వార్డు ఎన్నికల ప్రచారంలో ఇంటి ఇంటికి తిరుగుతూ టిడిపి నాయకులు ఏపీ రవీంద్ర, కౌన్సిలర్ సుమలత ప్రజలను అభ్యర్థించారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి మైదుకూరు నియోజకవర్గంను అభివృద్ధి చేకుందామని ప్రజలను కోరారు. టిడిపి సీనియర్ నాయకులు కటారి కృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బిపి సుధాకర్ రెడ్డి, జనసేన నాయకులు కృష్ణమూర్తి, బిజెపి నాయకులు శ్రీధర్, డివి సురేంద్ర, పాశం సుధాకర్, నరసింహులు, గోవిందు, శీను, భార్గవ్ పాల్గొన్నారు.

## వైభవంగా అంజన్న గ్రామోత్సవం

**ప్రజాశక్తి - చక్రాయపేట**

గండి ఆంజనేయ స్వామి గ్రామోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మామిడాల రామమోహన్ శర్మ గారిచే పంచాంగ శ్రవణం చేశారు. అనంతరం ఆలయ ప్రధాన ఉప ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజా స్వామి, వేద పండితులు రామమోహన శర్మను సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కావలి క్రిష్ణతేజ, సభ్యులు బిందు సాగర్, చక్రపాణి రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు శ్రీనివాసరెడ్డి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు పుణ్యకార్యం

### - ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

**ప్రజాశక్తి - ఖాజీపేట**

పవిత్ర మాసం రంజాన్‌లో నియమ నిష్టలతో ఉపవాస దీక్ష చేపట్టడం పుణ్యప్రదం అని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మెయిన్ బజార్‌లో ఉన్న మసీద్‌లో జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే హాజరుయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధిక్, అగ్రహారం సహకార సంఘం అధ్యక్షులు రాఘవరెడ్డి, మండలం అధ్యక్షులు మురళి మోహన్ రెడ్డి, బిఎంబి బాషా, నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**ప్రజాశక్తి - వల్లూరు**

మండల పరిధిలోని ఆదినిమ్మాయిపల్లి పెన్నా రివర్‌లో ప్రమాదవశాత్తూ కర్రె డేవిడ్ (31) మృతి చెందాడు. మంగళవారం పోలీసుల అందించిన వివరాల మేరకు.. ఆదినిమాయపల్లి డ్యాంలో నీటిమడుగులో పడి మృతి చెందాడు. మృతుడు చెన్నైకి చెందిన డేవిడ్‌గా గుర్తించారు. వల్లూరు మండలానికి చెందిన జయలక్ష్మిని 7 నెలల కిందట వివాహం చేసుకొని కడప రామాంజనేయ పురంలో నివాసం ఉంటున్నారు. ఎలక్ట్రీషన్ వర్క్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మృతుడి భార్య జయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తామన్నారు.

ప్రచారంలో టిడిపి నాయకులు

## భవిష్యత్తు కోసం 'పుట్టా'ను గెలిపించాలి

**ప్రజాశక్తి - చాపాడు**

భావితరాల భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపించాలని అన్నవరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఇంటిఇంటికి తిరుగుతూ టిడిపి నాయకులు ప్రజలను అభ్యర్థించారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి మైదుకూరు నియోజకవర్గంను అభివృద్ధి చేకుందామని ప్రజలను కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లోకేశ్వర్ రెడ్డి , పుత్తా సుదర్శన్ రెడ్డి, నంద్యాల రామమోహన్ రెడ్డి, కిరణ్, సుధీర్, బాషా, రవి పాల్గొన్నారు.

## ఉలమాయే హింద్ అధ్యక్షుడిని కలిసిన ఎంపీ

**ప్రజాశక్తి - కడప అర్బన్**

నగరంలోని హసింగ్ బోర్డు కాలనీలో ఉన్న జమీయతే ఉలమాయే హింద్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు హమీద్ హుస్సేన్‌ను ఎంపి అవినాష్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో వైసిపిని మద్దతు ఇవ్వాలని కోరారు.

# భానుడి భగభగలు

## ఉక్కిరిబిక్కిరవుతున్న జనం.. ఉపశమనం కోసం పరుగులు

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

వేసవి కాలం భానుడి భగభగలు, పగలు వేడి సెగలతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఉదయం పది గంటలకే బయటకు వెళ్లేందుకు ప్రజలు భయపడుతున్నారు. వేడి వడగాల్పులతో వడదెబ్బ తగిలి జ్వరంతో తీవ్ర అస్వస్థతకు లోనవుతున్నారు. ఈ నేపథ్యంలో పలువురు ఆస్పత్రుల పాలవుతున్నారు. పట్టణంలో చెట్లు లేకపోవడం, వీటికి తోడు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, బస్సులు, కార్లు ఎక్కువగా తిరుగుతుండడం వల్ల వేడి, వాతావరణ కాలుష్యం ఎక్కువగా ఉంది. వీటి పొగలతో కర్నూలు నగర ఉష్ణోగ్రత 42 డిగ్రీలకు చేరింది. ఈ పరిస్థితుల నుండి బయట పడాలంటే తప్పనిసరిగా కాటన్ దుస్తులను ధరించాలి. తలకు పాగా లేదా టోపీ, గొడుగు వంటివి రక్షణగా వినియోగించాలి. మహిళలు స్కార్ఫులు, చేతులకు గ్లౌజులు, కాళ్లకు సాక్స్‌లు పూర్తిగా శరీరం కప్పి ఉండలా దుస్తులను ధరించాలి. కళ్లకు చలువద్దాలు పెట్టుకోవాలని పలువురు సూచిస్తున్నారు. గతంలో వేసవి కాలం వచ్చిందంటే పల్లెలు, పట్టణాల్లో పెద్ద మట్టి బానలను పెట్టి నీళ్లు పోసి చలివేంద్రాలు ఏర్పాటు చేసేవారు. చలివేంద్ర మాన్యాలు కూడా పెట్టి నీరు పోసేవారు. పాద చారులకు నీళ్లు పోసేందుకు ఒక మనిషిని ఉంచేవారు. కొత్త కుండల్లో ఉన్న చల్లని నీళ్లు తృప్తిగా తాగి కడుపు చల్లబరుచుకునేవారు. చెట్లకింద చల్లటి నీడలో సేదదీరేవారు. కాలా నుగుణంగా రోజురోజుకూ ఇలాంటివి కనుమరుగవుతున్నాయి. వాటి స్థానంలో మారిన పరిస్థితులను బట్టి కృత్రిమంగా తయారు చేసిన చల్లని నీటి క్యాన్లు, ఐస్ వంటివి నీళ్లలో వేసి చల్లబరుస్తున్నారు. వేడిమి తాపానికి తట్టుకోలేని ప్రజలు నీరు ఏదైతే నేమి చల్లగా ఉంటే చాలు అని వినియోగిస్తున్నారు. ఇది గొంతు సంబంధిత వ్యాధులకు గురి చేస్తోంది. దగ్గుతో పలువురు బాధపడుతున్నారు. ఐస్ తయారీలో ఎలాంటి నీరు విని యోగిస్తున్నారో తెలియని పరిస్థితి. తీవ్ర వర్షాభావంతో జలాశ యాలు, భూగర్భ జలాలు అడుగంటి పూర్తిగా అడుగం టిపోతున్నాయి.

ఎండలకు జనాలు బయటకు రాక నిర్మానుష్యంగా మారిన రోడ్డు

### చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

పులివెందుల మున్సిపాలిటీ వారు పట్టణంలోని ప్రధాన కూడళ్లు, భవన నిర్మాణ కార్మికుల అడ్డా, పార్నపల్లి బస్టాండ్, పాత బస్టాండ్, వెంకటేశ్వర స్వామి దేవాలయం వంటి ప్రాంతాల్లో చలువ పందిళ్లు వేసి, చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా కమిషనర్ చర్యలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. నేటి ఆధునిక కాలంలో మేధస్సు గల మానవుడే తమ స్వార్థ ప్రయోజనాల కోసం చెట్లను నరికేస్తూ, రోడ్లను సిమెంటు కంకర ఇసుక కలిపి ఏమాత్రం మట్టి లేకుండా చేసేస్తున్నారు. దీంతో వర్షాకాలంలో నీరు ఇంకడానికి అవకాశం లేకుండా పోతోంది. ప్రతి మానవుడు తన పరిసరాల్లో ఇళ్లలో ఎత్తైన ప్రదేశాల్లో పక్షుల కోసం నీటి తొట్లను ఏర్పాటు చేయాలి. చిరుధాన్యాలను కూడా వాటికి పెట్టి సంరక్షించాలి. వర్షాకాలంలో మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఇంటి యజమానిపై ఉంది. మనం చెట్లను సంరక్షిస్తే అవి మనకు ఆక్సిజన్, పండ్లు, ఫలాలు, పూలు, ఆకులు, మానవునికి కావాల్సినవన్నీ సమకూరుస్తాయి. ఈ వేసవిలో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నీటి పొదుపుపై సంబంధిత అధికారులు ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పిస్తే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు.

గురిజాలలో అరటికి రక్షణగా ఏర్పాటు చేసిన ఈతకొమ్మలు

## అరటి పిలకలకు రక్షణ తప్పనిసరి

**ప్రజాశక్తి - సింహాద్రిపురం**

అరటి సాగు చేసే రైతులు తప్పనిసరిగా మొక్కలు(పిలకలు)కు రక్షణ ఏర్పాటు చేయాలని ఉద్యాన శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఈ ఏడాది మండల వ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో అరటి సాగుకు రైతులు ఉపక్రమించారు. గతంలో చీనీ సాగు విస్తీర్ణం అధికంగా ఉన్నప్పటికీ ఇటీవల కాలంలో చీనీ తోటలకు తెగుళ్లు ఎక్కువ కావడంతో చనిపోతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు వాటిని తొలగించి అరటి సాగుకు శ్రీకారం చుట్టారు. మండల వ్యాప్తంగా దాదాపు 1250 ఎకరాల్లో అరటి సాగు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఎండలు అధికంగా కాస్తున్న నేపథ్యంలో అరటి సాగు చేసే రైతులు మొక్కలు నాటిన వెంటనే వాటికి రక్షణ ఏర్పాటు చేయాలని ముద్దనూరు ఉద్యాన శాఖ అధికారి మల్లేశ్వర్‌రెడ్డి తెలిపారు. మొక్క చుట్టూ ఈత కొమ్మలను పూడ్చి ఎండ తగలకుండా జాగ్రత్త పాటించాలన్నారు. ఎండల నేపథ్యంలో రక్షణ లేకపోతే మొక్కలు ఎక్కువగా చనిపోయే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు.

# ఘనంగా శ్రీక్రోధి నామ నూతన సంవత్సర వేడుకలు

**ప్రజాశక్తి-కలకడ**

మండలంలో ఉగాది సంబరాలను వాడవాడలా అంబరాన్ని అంటేలా నిర్వహించుకున్నారు. శ్రీ క్రోధనామ సంవత్సరమును పురస్కరించుకొని మండలంలోని ప్రతి గ్రా మంలో ఉగాది పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిం చుకున్నారు. శ్రీ కామాక్షి సమేత సిద్ధార్థ ఆలయంలో వేద పండి తులు త్రికోటం విజయసారథి పంచాంగ శ్రవణం గావించారు. ఈ ఏడాదిలో వర్షాలు పడటం, పంటలు పండడం, రాశులు గురించి చదివి వినిపించగా భక్తులు వినితరిం చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

**రాజంపేట అర్బన్ :** టిడిపి ఆధ్వ ర్యంలో మంగళవారం ఉదయం స్థానిక మెయిన్ రోడ్డులో గల ఆంజనేయస్వామి దేవాలయంలో క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ టి.గోపిబాబు, ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ వేడుకలలో ఆలయ వేద పండితులు యతిరాజం హరినాధశర్మ గావించిన పంచాంగ శ్రవణం భక్తు లను ఆకట్టుకుంది. 12 రాశుల వారీగా రాశి ఫలాలను, ఆదాయ వ్యయాలను, అదృష్ట సంఖ్య లను వివరించారు. సంక్రాంతి పురుష నిర్ణయం, కర్తరి మౌ ఢ్యమి నిర్ణయం, నక్షత్ర వివరణ, ధా న్యాది వర్షాది కాల నిర్ణయం, ఈ సంవత్సరము మనదేశంలో ఎక్కడా కూడా గ్రహణములు లేవన్నారు. మే ఒకటో తారీకు నుంచి జూలై ఏడో తేదీ వరకు శుక్ర మౌఢ్యమి ఉంటుందని తెలిపారు. భక్తులకు ఉగాది పచ్చడి ప్రసాద వితరణ చేశారు. **రామాపురం :** మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు తమ బంధు మిత్రుల మధ్య ఉగాది వేడుకలను జరుపుకున్నారు. ప్రతి ఒక్కరూ షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి ఆరగించారు. ఆరోగ్యానికి ప్రత్యేక షడ్రుచులు కాబట్టి ప్రతిరోజు మనం తినే ఆహారంలో ఈ ఆరు రుచులను ఉండేటట్లు స్మరణ చేసుకున్నారు. సమీపంలోని పురోహితుల వద్దకు వెళ్లి పంచాంగ శ్రవణం ఆచరించి సంవత్సరంలో సంభవించే రకరకాల ప్రకృతి విశేషాలనుఅడిగి తెలుసు కున్నారు. ప్రతి ఇంటిలోనూ తమ శక్తి కొలది పిండి వంటలను ఆరగించారు. ప్రతి ఊరిలో వెలసిన దేవాలయాలకు విగ్రహాలు శుద్ధి చేసి విశేష పూజలు నిర్వహించి పుష్పాలంకరణతో విద్యుత్ దీపాలతో అంగరంగ వైభవంగా అలంకరించారు. **పులివెందుల రూరల్ :** ఉగాది పండుగను పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకుల్లో ఉత్సాహాన్ని నింపాయి. శ్రీరాజా కళా నిలయం, పులివెందుల వారి చిన్నారులచే మాస్టర్ రాజా ఆధ్వర్యంలో తెలుగుదనంతో ఉట్టిపడే జానపద, కోలాటం నృత్యాలు ఆకట్టుకున్నాయి. సందర్శకుల సంఖ్య పెరిగింది. వారి కరతాల ధ్వనులతో మారుమోగాయి. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఎఓ సుధాకర్ పర్యవేక్షించారు. పులివెందుల మున్సి పాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన చెక్కభజన, కోలాటం ఆకట్టుకున్నాయి. మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకట్రా మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ

కడప అర్బన్ : కవులను సత్కరిస్తున్న నిర్వాహకులు, అతిథులు

సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలు చెక్కభజన, కోలాటం నేర్చుకునేందుకు ఉత్సాహంగా ఉండడంతో వారికి గురువుని ఏర్పాటు చేశామన్నారు. కొత్త సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది ప్రజల జీవితాలలో నూతన కాంతులు తేవాలని ఆదరణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ ఆకాంక్షించారు. మంగళవారం ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకొని స్థానిక శివాలయం సర్కిల్‌లో ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి కుండా మాధవ, లక్షుమయ్య పాల్గొన్నారు. **వేంపల్లె :**క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని స్థానిక వృషభాచలేశ్వర స్వామి దేవస్థాన అనుసంధానమైన ఆంజనేయు స్వామి దేవస్థానంలో పంచాగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళ వారం అర్చకులు శంకరమంచి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆంజనేయు స్వామికి ప్రత్యేక పూజలు చేసి పంచాగ శ్రవణం గావించారు. ఈ ఎడాది బాగా వర్షాలు కురిసి పంట పొలాలు బాగా వృద్ధి చెందాలని కోరారు. వ్యవసాయం చాలా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం సాగిస్తారని తెలిపారు. వృషభాచలేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. పంచాగ శ్రవణం కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కుర్రాకుల వెంకటేష్, గౌరిదేవి ఆలయ చైర్మన్ నంబూరు కుళాయప్ప, శ్రీకృష్ణ ఆలయ కమిటీ చైర్మన్ డేరంగుల ఆంజనేయులు, ప్రధాన అర్చకులు హరి ప్రవీణ్, ఆలయ సిబ్బంది లక్ష్మి రెడ్డి, శ్రీనువాసులు, రంగ ప్రసాద్ పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** నూతన తెలుగు సంవ త్సరం శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాదిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం మహిళలు వేకువ జామున లేచి పండుగ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తమ ఇష్ట దైవాలకు నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని ప్రధాన దేవాల యాలు వేంకటేశ్వరస్వామి, శ్రీమల్లికార్జున స్వామి, శ్రీ రంగనాథస్వామి, శ్రీకృష్ణ స్వామి, కన్యకాపరమేశ్వరి, వీరాంజనేయస్వామి, సాయిబాబా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పట్టణంలో మామిడి తోరణాలతో పచ్చని వాతావరణం నెలకొంది. **ఇంటాక్ ఆధ్వర్యంలో...**

**కడప అర్బన్ :** మనిషి ఎప్పటికప్పుడూ తన జీవితాన్ని సరికొత్తగా ఉంచుకోవాలని గాఢంగా వాంఛిస్తాడని, ప్రకృతి పరిశీలనతో ఇది అలవడిందని యోగి వేమన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.ఈశ్వర్‌రెడ్డి అన్నారు. భారత జాతీయ కళా వారసత్వ సంస్కృతి పరిరక్షణ సంస్థ (ఇంటాక్) ఉగాది వేడుకలను మంగళవారం నగరంలోని మానస ఇన్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది మానవ జీవితాన్ని యేటేటా సమీక్షించుకునేందుకు, భవిష్యత్తులో ఉత్తమ మార్గంలో వెళ్లేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. సభాధ్యక్షులు, ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి మాట్లాడుతూ ఉగాది పండుగ సంస్కృతి సంభరితమైందని, ఈ వారసత్వాన్ని భావితరాలకు అందించే స్ఫూర్తినిచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి, పూర్వ అధ్యక్షులు డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి, ఇంటాక్ పూర్వ అధ్యక్షులు ఎస్.ఎలియాస్‌రెడ్డి, సభ్యులు పోచంరెడ్డి సుబ్బారెడ్డి, కో- కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, పూర్వ కో- కన్వీనర్ పాలెం వేణుగోపాల్ మాట్లాడుతూ తెలుగు వారి సంప్రదాయాలు ప్రకృతితో ముడిపడి ఉంటాయని సోదాహరణంగా వివరించారు. రాజంపేట ఇంటాక్ చాప్టర్ కో కన్వీనర్ షేక్. అబ్దుల్లా కార్యక్రమానికి ప్రత్యేకంగా విచ్చేసి చక్కని తెలుగులో ఉగాది సందేశం అందజేశారు. డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని పరిశీలిస్తే మానవ జీవన గమనం ఎలా ఉంటుందో తెలుసుకోవచ్చన్నారు. డాక్టర్ పుత్తా బాలిరెడ్డి మాట్లాడుతూ మనిషి నాలుకే ఆయనకు మంచి, చెడులను సష్టిస్తాయని తెలిపారు. రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజు, లయన్స్ సభ్యులు గౌరీశంకర్, దేవతి రవీంద్రనాథ్, ఇంటాక్ మహిళా సభ్యులు రాణి, అసంతమ్మ, కొండారెడ్డి, రాఘవేంద్రవర్మ మాట్లాడారు. టిటిడి వేదిక్ యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేష్ భట్టర్ శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ పఠనం చేశారు. స్థానిక అర్చకుడు విజయ్‌భట్టర్ బందం నగర వాసులకు వేదాశీస్సులు అందజేశారు.20 మందికి పైగా కవులు ఉగాదిపై కవితాగానం చేసి ఆకట్టుకున్నారు. నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించారు. చిన్నారులకు సంప్రదాయ వస్త్రధారణ పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు. కొండూరు జనార్దన రాజు సంస్థ పక్షాన ఇంటాక్ సంస్థకు జిల్లా సమాచారం వివరాలను అందజేశారు. **ఉగాది పచ్చడి పంపిణీ..** తెలుగువారి నూతన సంవత్సరం క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. మంగళవారం ఆర్‌డిసి బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు ఉగాది పచ్చడి అందజేశారు. కార్యక్రమంలో.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వెంకటరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కొండారెడ్డి, ఆర్‌టిసి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆనందరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, రఘుప్రసాద్, రెడ్డయ్య రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రమేష్‌కుమార్‌రెడ్డి

## టిడిపిలో తగిన గుర్తింపు లేదు : ఆర్ఆర్

**ప్రజాశక్తి-రాయచోటి**

టిడిపి కోసం 25 ఏళ్లుగా పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కోసం తీవ్రంగా కష్టపడ్డానుని కానీ తెలుగు దేశం పార్టీ తనకు గుర్తింపు ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే అర్.రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణం లోని బోస్ నగర్‌లో ఉన్న తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎమ్మెల్యే టికెట్ ప్రకటన విషయంలో అందర్నీ సమన్వయం చేయడంలో చంద్రబాబు పూర్తిగా విఫలం అయ్యారున్నారు .టికెట్ ప్రకటించి 45 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు తనను తెలుగుదేశం పార్టీ పట్టించుకోలేదన్నారు. వైసిపి అధికారంలో ఉన్నా టిడిపి కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లాన్నారు. ఎంపీ అభ్యర్థులుగా మాగంటి శ్రీనివాసులురెడ్డి, నెల్లూరులో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పెమ్మసాని చంద్రశేఖర్ అని ఒకాయన విదేశాలనుంచి ఇప్పటికీ ఇప్పుడు సూట్ కేసులు దిగితే గుంటూరు, నెల్లూరు, ఒంగోలు పార్లమెంటు ఇస్తున్నారని, కేవలం డబ్బులున్న వారికే టిడిపిలో స్థానం ఉందని వాపోయారు. పార్టీ కోసం కష్టపడిన వారికి బాబు గ్యారంటీ లేదు, ష్యూరిటీ లేదని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు, లోకేష్‌లు పార్టీసంప్రదాయాలను మంట కలిపారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో తనతోపాటు కొత్తగా మాజీ ఎమ్మెల్యేల చేరిన వారికి కూడా సమాచారం ఇవ్వకుండా టికెట్ల ప్రకటన చేయడం దారుణమని పేర్కొన్నారు. టిడిపిలో ముఖ్యంగా డబ్బులు చేతులు మారాయనే విషయాన్ని రాష్ట్రవ్యాప్తంగా కూడా ప్రజలందరూ కూడా గమనించారు అన్నారు. మొదటి నుంచి గడచిన 25 సంవత్సరాల్లో తెలుగుదేశం పార్టీ జెండా మోసుకుంటూ ఈ పార్టీ కోసం పనిచేసిన తనకు కనీసం అయినా ఒక్క మాటైనా చెప్పకుండా టికెట్లు కేటాయించడం దారుణమని పేర్కొన్నారు. కేవలం ఒక ముఖ్యమంత్రి కుర్చీ కోసం ఆర్టిఫిషియల్ హైప్ క్రియేట్ చేసి, అధికారంలోకి వస్తామని చెప్పి కొత్త కొత్త వ్యక్తుల్లో కవ్వింపు చర్యలకు పాల్గొంటున్నారన్నారు. అందుకే తాను తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జితో పాటు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరి తున్నట్లు అయన తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు సత్యరెడ్డి పాల్గొన్నారు.

## వారపు సంతలో అన్నదానం

**ప్రజాశక్తి-పీలేరు**

పీలేరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలో బురకాయల కోట గంగమ్మ ఆలయం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ విజయ్ కుమార్ తెలిపారు. ఆలయం తరపున 108 వారాలపాటు అన్నదాన కార్యక్రమాలను చేపట్టి ఆ తర్వాత ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలియజేశారు. ముఖ్యంగా మంగళవారం క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని పీలేరు పట్టణ వారపు సంత ప్రజల సౌకర్యార్థం ఈ ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని చేశామని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, అమ్మవారి భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ అన్న ప్రసాదాలను స్వీకరించారని చెప్పారు. పేదలకు అన్నదానం చేయడంలో తాము ఎప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అమ్మవారి ఆలయ పెద్దలు పాల్గొన్నారు.

అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దాతలు

# అడుగంటిన బోర్లు... ఎండుతున్న పంటలు

**పాతాళానికి భూగర్భజలాలు - ఇంకిపోయిన బోరు బావులు - ట్యాంకర్లతో తడులు అందించే ప్రయత్నం - దయనీయ స్థితిలో రైతులు**

వరి పైరుకు ట్యాంకర్‌తో నీళ్లు పట్టిస్తున్న రైతు

**వర్షం కురవడకపోవడంతో భూగర్భజలాలు పూర్తిగా అడిగింటిపోయి బోరు బావుల పూర్తిగా ఇంకిపోయయి. మండుతున్న ఎండలు, వడగాలులతో పంటలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. ప్రత్యామ్నాయ మార్గాలు దొరకక కష్టం నేలపాలు అవుతుండడంతో, రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఆర్థికంగా మోస్తరు పరిస్థితుల్లో ఉన్న రైతులు మాత్రం వేల రూపాయలు వెచ్చించి ట్యాంకర్ల ద్వారా పంటల తడుపుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారులి.**

**ప్రజాశక్తి-కలికిరి**

పశ్చిమ మండలాలలో రైతులు ఎక్కువగా వరి, వేరుశనగ, టమోటా పంటలపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు. ఈ పంటలపై ఎక్కువగా పెట్టుబడులు పెట్టి చేస్తుంటారు. ప్రత్యేకంగా రబీ సీజన్లో వరితోపాటు టమోటా, వేరుశనగ ఎక్కువగా పండిస్తుంటారు. ప్రస్తుతం మండలంలో 737 ఎకరాల్లో వరి, 356 ఎకరాల్లో వేరుశనగ, 166 ఎకరాల్లో టమోటా సాగును చేస్తున్నారు. గత నవంబర్, డిసెంబర్ మాసంలో పూర్తిగా వర్షాలు పడకపోవడంతో భూగర్భజలాలు పూర్తిగా అడుగంటిపోయి బోరు బావుల్లో సైతం నీళ్లు రాకపోవడంతో ఎన్ను బారే సమయంలో వరి పంటలకు సరిపడ నీరు సరిపోక తడులు పడే పరిస్థితి రావడంతో వరి పంటలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితికి చేరుకున్నాయి. టమోటా, బొప్పాయి పంటలు కూడా కొంతమంది రైతులు పండిస్తుండడంతో నీళు చాలక ఆ పంటలను కూడా వదిలేసుకునే పరిస్థితి నెలకొన్నది. లక్షలకు లక్షలు పెట్టి పంటలు చేసి తీరా ఒబిడి చేసుకునే సమయంలో నీటి కొరతతో పంటలు ఎండిపోతుండడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాలు దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్థికంగా మెరుగైన స్థితిలో ఉన్న రైతులు డబ్బులు పెట్టి ట్యాంకర్ల ద్వారా నీళ్లు తడిపి పంటను ఒబిడి చేసుకునే దానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి ఎక్కువ ఖర్చు అవుతుండడంతో పెట్టుబడి కూడా రాక రైతుల తీవ్ర నష్టాల్లో కూరుకు పోతున్నారు.

వర్షాభావంతో ఎండిపోయిన వరి పైరు

**బోర్లకు రూ.10 లక్షలు ఖర్చు చేశా**

నేను ఎకరా వరిమడి, మూడు ఎకరాలు బొప్పాయి తోట వేశాను. గత నెలలో బోరులో నీరు తగ్గిపోవడంతో పంటలకు నీళ్లు చాలక కొత్త బోర్ వేసాను దాంట్లో కూడా రెండు రోజులు వచ్చిన తర్వాత రాకపోవడంతో మళ్లీ బోరు వేయడంతో సుమారు పది లక్షల ఖర్చు అయింది. రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. లేకపోతే లక్షల ఖర్చులు పెట్టి పంటలు వేయడానికి రైతులు ముందుకు రారు.

**- పి.నరసింహులు, రైతు, కె.బర్నేపల్లి.**

**నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి**

వర్షాలు లేకపోవడంతో బోరు బావుల్లో పూర్తిగా నీళ్లు ఇంకిపోయి పంటలు ఎండిపోతున్నాయి. తిరిగి కొత్త బోర్లు వేయాలంటే నీళ్లు పడతాయో పడవో బోర్లు వేయడానికి లక్షలు ఖర్చు అవుతున్నాయి. ఆర్థికంగా దివాలా తీస్తున్నాం. ప్రభుత్వం ఫ్రీ బోర్లు వేయిస్తామని చెప్పింది. ఆ పథకం అందరికీ అమలు కాలేదు. రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

**- కె.శ్రీనివాసులు, కూకటి గొల్లపల్లి.**

# శ్రీపట్టాభిరామస్వామి బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- **11న అంకురార్పణ**
- **17న సీతారాముల కల్యాణోత్సవం**
- **18న రథోత్సవం**

**ప్రజాశక్తి-వాల్మీకిపురం**

వెయ్యేళ్లకుపైగా చరిత్ర కలిగిన వాల్మీకిపురం పట్టణంలోని శ్రీపట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలకు తిరుమల తిరపతి దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. పట్టాభిరాముడికి ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలు 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అదే రోజు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు. ఈ మేరకు టిడిపి అధికారులు బ్రహోత్సవాలకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించారు. 12న ఉదయం ధ్వజారోహణం, రాత్రి గజ వాహనంపై ఊరేగుతారు. 13న ఉదయం ముత్యపు పందిరి వాహనం, రాత్రి హనుమంత వాహనం, 14న ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సింహ వాహనం, 15న ఉదయం సర్వ భూపాల వాహనం, రాత్రి పెద్దశేష వాహనం, 16న ఉదయం సూర్యప్రభ వాహనం, సాయంత్రం చంద్రప్రభ వాహనం, రాత్రి మోహినీ అవతారం, 17న ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం, గరుడ వాహనం ఉంటుంది. 18న ఉదయం రథోత్సవం, సాయంత్రం ధూళి ఉత్సవం, 19న ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి అశ్వ వాహనం (పార్వేట ఉత్సవం), 20న వసంతోత్సవం, చక్రస్నానం, రాత్రి హంస వాహనం, ధ్వజావరోహణం, 21న ఉదయం స్నపన తిరుమంజనం, సాయంత్రం పుష్పయాగం, మహా నైవేద్యం, పుష్ప ప్రసాద వితరణతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న శ్రీపట్టాభిరామాలయం (ఇన్‌సెట్)లో అలంకరణలో సీతారామలక్ష్మణులు

## కష్టసుఖాల మేలు కలయిక ఉగాది

**ప్రజాశక్తి - రాయచోటి**

కష్ట, సుఖాల మేలు కలయక ఉగాది అని ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాయచోటిలోని కొత్తపేటలో ఉన్న రామా లయం గుడిలో ఉగాది ఉత్సవం, ఉగాది పచ్చడి వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది అనేది యుగానికి ఆరంభమని చెబుతారని భారతీయులందరికీ ఉగాది రోజు నుంచే నూతన సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.నరసింహులు, ఆపస్ జిల్లా కార్యదర్శి బాలాజీ ,జిల్లా ఉపాధ్యక్షులు నాగులయ్య, కవిత, లెక్చరర్ వెంకటరమణ, రాయచోటి మండల అధ్యక్షులు మల్లికార్జున, గాలివీడు మండల అధ్యక్షులు రెడ్డయ్య రాజు, వీరబల్లి మండల అధ్యక్షులు మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు చెన్న కృష్ణ, రాయచోటి మండల కోశాధికారి రాంప్రసాద్, శివ ప్రసాద్, తదితర కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు : కలెక్టర్

**ప్రజాశక్తి - రాయచోటి**

వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ బారిన పడకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఏదైనా సమస్య ఉంటే కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08561-293006 కు ఫోన్ చేసి తెలపాలన్నారు. అవసరమైన అత్యవసర సేవల కోసం వివిధ శాఖల్లో టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేశామన్నారు. విపరీతమైన జ్వరం, వడదెబ్బకు గురైతే వెంటనే సంబంధిత పిహెచ్‌సి, సిహెచ్‌సిలకు వెళ్లి వైద్య సేవలు పొందాలని చెప్పారు. వైద్య పరంగా అత్యవసర సేవల కోసం 108కు ఫోన్ చేయాలన్నారు. వేసవిలో ఎక్కడైనా అగ్ని ప్రమాదాల సంభవిస్తే వెంటనే 101 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి ఆర్డబ్ల్యుఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9032430230కు ఫోన్ చేసి తెలపాలన్నారు. వేసవిలో ఎదుర్కొనే వ్యవసాయ, ఉద్యానవన, పశువులకు సంబంధించిన సమస్యలకు సంబంధిత ఆర్బికే కేంద్రాలను సంప్రదించాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ల సమస్యలకు సంబంధించి సంబంధిత ఎఇ, డిఇలను సంప్రదించాలని సూచించారు.